మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission


Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 141 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 17 మే 2025 | వెల : 2-00

## మద్యం కుంభకోణం కేసులో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్




- 3 రోజుల పాటు ప్రశ్నించిన సిట్ బృందం
- వీరిద్దరూ ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు.
- ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు
- వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం



## భారత్ వ్యూహాత్మక సత్తాను ఆపరేషన్ సిందూర్ చాటింది

- కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా
- దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణ
- ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ (ఎంఏసీ) పనిచేస్తుంది
- దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమచార మార్పిడి, సమన్వయానికి ఎంఏసీ కృషి చేస్తుంది

# సైనికుల పోరాటానికి సెల్యూట్



- 5000 మందితో భారీ తిరంగా ర్యాలీ..
- తీవ్రవాదం రూపంలో ఎవరూ దేశంలో అడుగుపెట్టినా వారికదే చివరిరోజు
- ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ: సీఎం చంద్రబాబు
- సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దు: పవన్ కల్యాణ్
- పాకిస్థాన్‌కు ధీటుగా జవాబు ఇచ్చాం: దగ్గుబాటి పురందేశ్వరి

స్వర్ణసాగరం విజయవాడ

భారతమాత కీర్తి పతకాన్ని చాటుతూ తిరంగా ర్యాలీ చేపట్టామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తీవ్రవాదం రూపంలో ఎవరూ దేశంలో అడుగుపెట్టినా వారికదే చివరిరోజు అని హెచ్చరించారు. జాతి పునర్నిర్మాణం లో అందరం భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. విజయవాడలో ఇవాళ(శుక్రవారం) భారీ తిరంగా ర్యాలీని కూటమి నేతలు నిర్వహించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకూ ఈ ర్యాలీ కొనసాగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద తిరంగా ర్యాలీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, - మిగతా3లో

## రక్షణ రంగ బలోపేతంపై కేంద్రం ఫోకస్

- డిఫెన్స్‌కు బడ్జెట్‌లో మరో రూ.50వేల కోట్లు పెంపు..!
- డిఫెన్స్‌కు కేటాయించే బడ్జెట్‌ను మరింత పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం
- పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రూ.50వేల కోట్లకు సంబంధించిన సప్లిమెంటరీ పద్దును కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది





## భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలు ప్రదర్శించాయి

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నాం
- సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నాం
- భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

## తుల్‌బుల్‌పై ఒమర్, మెహబూబా మాటల తూటాలు

- అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అవమానవీయం
- ఈ ప్రాజెక్టు పూర్తయితే నావిగేషన్ కోసం జీలం ను ఉపయోగించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది
- దిగువన ఉన్న విద్యుత్ ప్రాజెక్టుల్లో విద్యుదుత్పత్తి మెరుగుపడుతుంది"



## 'ట్రైలర్ మాత్రమే చూశారు.. పాక్ తీరు మారకపోతే పూర్తి సినిమా చూపిస్తాం

- పాకిస్తాన్‌పై భారత్ విజయానికి ఎయిర్‌బేస్ సాక్ష్యం
- పహల్గాం దాడి, ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా చూసింది
- పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేశాం
- బోర్డర్ దాటకుండానే పాక్ ఉగ్ర శిబిరాలను నాశనం చేశాం

## సత్తా చాటిన ఆకాశ్

- భారత్‌పై పాక్ ప్రయోగించిన డ్రోనులు, క్షిపణలతోపాటు మైక్రో యూఏవీలను సైతం ఈ క్షిపణి అడ్డుకొంది
- వాతావరణం, భూభాగంతోపాటు రాడార్ నుంచి డేటాను సంగ్రహించి అప్పటికప్పుడు స్వయంగా నిర్ణయం తీసుకుని ఈ దాడులను ఈ క్షిపణులు తిప్పికొట్టాయి

## విశాఖలో నిర్వహించే యోగా డే రికార్డు సృష్టించాలి

- జూన్ 21న యోగా డే కార్యక్రమానికి ప్రధాని మోదీ రాక
- ఆర్.కె. బీచ్ వద్ద లక్షల మందితో యోగాసనాలు
- అధికారుల సమీక్షలో సీఎం చంద్రబాబు



స్వర్ణసాగరం అమరావతి


విశాఖపట్నంలో జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం రికార్డు సృష్టించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. యోగా డే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న దృష్ట్యా చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యాచరణపై క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ""యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్' ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా తీసుకున్నారు. 'జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రధాని వస్తున్న ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు..రాష్ట్రంలో యోగా అభ్యాసానికి ఇది నాంది పలకాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. కనీసం రెండు కోట్లమందికి ఈ కార్యక్రమం చేరాలి. 'యోగాంధ్ర-2025' - మిగతా3లో



## కుట్రతోనే లిక్కర్ స్కామ్ అంటూ అక్రమ కేసు

- వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం
- రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు
- ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేధింపులు
- ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోము
- ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతాం
- :మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్

# తుల్‌బుల్‌పై ఒమర్, మెహబూబా మాటల తూటాలు




**శ్రీనగర్:** సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన నేపథ్యంలో వులర్ సరస్సుపై గతంలో తలపెట్టిన 'తుల్‌బుల్' నేవిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరించే ఆలోచనలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం ఉంది. అయితే, ఒమర్ అబ్దుల్లా అభిప్రాయంతో జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ విభేదించారు. దీంతో శుక్రవారంనాడు ఈ ఇద్దరు నేతల మధ్య సోషల్ మీడియా 'ఎక్స్'లో మాటల యుద్ధం చోటుచేసుకుంది. అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అవమానవీయమని ఒమర్‌ను మెహబూబా ముఫ్తీ విమర్శించగా, సరిహద్దుకు అవతల ఉన్నవారి కోసం ఆలోచిస్తూ చీప్ పబ్లిసిటీకి ముఫ్తీ ప్రయత్నిస్తున్నారని ఒమర్ తప్పుపట్టారు. 'ఉత్తర కశ్మీర్‌లో ఉలర్ సరస్సు ఉంది. వీడియోలో చూస్తున్న సివిల్ వర్క్‌లు తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించినవి. ఈ పనులు 1980లో మొదలయ్యాయి. సింధూ జలాల ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ పాకిస్థాన్ తెచ్చిన ఒత్తిడితో దానిని నిలిపివేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నావిగేషన్ కోసం జీలంను ఉపయోగించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. దిగువన ఉన్న విద్యుత్ ప్రాజెక్టుల్లో విద్యుదుత్పత్తి మెరుగు పడుతుంది" అని ఒక ట్వీట్‌లో ఒమర్ తెలిపారు.

**బాధ్యతలేని డిమాండ్**

కాగా, ఒమర్ అబ్దుల్లా అభిప్రాయాన్ని మెహబూబా ముఫ్తీ తప్పుపట్టారు. "భారత్-పాక్ మధ్య ఉద్రిత్తల నేపథ్యంలో తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరిస్తామంటూ సీఎం చెప్పడం దురదృష్టకరం. జమ్మూకశ్మీర్‌లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయి తీవ్ర నష్టంతో కడగండ్ల పాలైన పరిస్థితిలో సీఎం వ్యాఖ్యలు ప్రమాదకరంగా, ఉగ్రికత్తలు రెచ్చగొట్టేలా ఉన్నాయి. అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అమానవీయం. ద్వైపాక్షిక అంశాలను అంతర్జాతీయంగా మార్చే ప్రమాదం కూడా ఉంది" అని ముఫ్తీ ట్వీట్ చేశారు.

**తిరిగి స్పందించిన ఒమర్**

పీడీపీ చీఫ్ ట్వీట్‌పై ఒమర్ తిరిగి స్పందించారు. "సింధూ జలాల ఒప్పందం (ఐడబ్ల్యూటీని)తో జమ్మూకశ్మీర్‌కు చారిత్రక ద్రోహం జరిగింది. ఇది జమ్మూకశ్మీర్ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధం. ఈ ఒప్పందాన్ని నేను మొదట్నించీ వ్యతిరేకిస్తున్నాను. ఇక ముందు కూడా ఇదే వైఖరిని కొనసాగిస్తాం. అయితే, దీనిని ఒప్పుకునేందుకు మీరు (మెహబూబా) సిద్ధంగా లేరు, సరిహద్దుకు ఆవల ఉన్నవారి ప్రయోజనాల కోసం చౌకబారు పబ్లిసిటీ ప్రయత్నంలో ఉన్నారు. ఇది చాలా దురదృష్టకరం" అని ఒమర్ రీట్వీట్ చేశారు.

**కాలమే చెబుతుంది..**

మరోవైపు, ఒమర్ వ్యాఖ్యలపై మెహబూబా వెంటనే స్పందించారు. ఎవరిని ఎవరు బుజ్జగించే పని చేస్తున్నారో కాలమే చెబుతుందన్నారు. తాము అంకితభావంతో ఉన్నామని, ఇది నిరూపించుకోవడానికి ఉద్రిక్తతలు సృష్టించాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని తెలిపారు.

# రక్షణ రంగ బలోపేతంపై కేంద్రం ఫోకస్



పాక్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత రక్షణ శాఖను మరింత బలోపేతం చేయడంపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. డిఫెన్స్‌కు కేటాయించే బడ్జెట్‌ను మరింత పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం. 'ఆపరేష్ సిందూర్' అనంతరం రక్షణ రంగానికి 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పద్దు కంటే రూ.50,000 కోట్ల మేర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేపట్టే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రూ.50వేల కోట్లకు సంబంధించిన సప్లిమెంటరీ పద్దును కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది బడ్జెట్‌లో రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణ రంగానికే కేటాయించారు. ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 9.53% ఎక్కువ. ఇప్పుడు అదనపు కేటాయింపులతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్‌లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఈ మేరకు ఆలోచన చేసినట్లు తెలిసింది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాల్లో రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగింది. 2014-15 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.2.29 లక్షల కోట్లు కేటాయించారు. అది ఈ ఏడాదికి రూ.6.81 లక్షల కోట్లకు చేరింది. తాజా నిర్ణయంతో రూ.7 లక్షల కోట్లు దాటే అవకాశం ఉంది. అయితే, తాజా పెంపుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదించింది.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా..

# వాకాడు టిడిపిలో భారీ చేరికలు




**వాకాడు స్వర్ణసాగరం మే 16**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వాకాడు వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు జరిగాయి. స్థానిక షాది మంజిల్‌ల్లో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వైసీపీ నుంచి ప్రముఖ నేతలకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తీర ప్రాంతాలలో బలమైన వర్గం కలిగిన దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి నిడిగుర్తి, రావిగుంటపాలెం సర్పంచులు మల్లాపు నాగరాజు, వాకాటి బాలకృష్ణారెడ్డి, పూడి రాయదొరువు ఎంపిటిసి బండి శోభన, మాజీ ఎంపీటీసీ వెంకటాద్రిలతో పాటు వీరి అనుచర వర్గాన్ని మొత్తం టిడిపిలోకి తీసుకు వచ్చారు. ఇదిలా ఉంటే నేదురు మల్లి ఇలాకా వాకాడులో కరుడు గట్టిన నేదురుమల్లి వర్గీయులు మాజీ సర్పంచ్ దువ్వూరు భార్గవరామ, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు ఎల్లంటి శివారెడ్డి, మాజీ ఎంపీపీ పల్లాపల్లి వెంకటేశ్వర్లు, నెల్లిపూడి ఉపసర్పంచ్ శ్రీహరిలతో పాటు కాటంరెడ్డి రామలింగారెడ్డి సైతం టిడిపి తీర్థం పుచ్చుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, సన్నారెడ్డి విజయ శేఖర్‌రెడ్డి, పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## 70 ఏళ్ల వ్యక్తి కాలినడకతో కేదార్‌నాథ్‌కు..!



మనిషి సంకల్పం ముందు ఏదైనా చిన్నబోవాల్సిందే. అలాంటి ఉదంతాలు ఎన్నో కోకొల్లలుగా జరిగాయి. వాటన్నింటిని తలదన్నేలా అంతకు మించి..అనే అజేయమైన సాహసానికి తెరతీశాడు ఈ 70 ఏళ్ల వృద్ధుడు. అతడి చేసిన ఘనకార్యం ఏంటో తెలిస్తే.. ఇదేలా సాధ్యం అనే ఆశ్చర్యం కలగకమానదు. కర్ణాటకలోని కలబురగి (గుల్బర్గా) జిల్లాకు చెందిన 70 ఏళ్ల వృద్ధుడు ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ధామ్‌కు కాలినడకన వచ్చాడు. ఎన్నో వేల కిలోమీటర్లు నడిచి మరీ కేదార్‌నాథ్ స్వామిని దర్శించుకున్నారాయన. ఆ వృద్ధ భక్తుడు తన తోటి యాత్రికుల బృందంతో కలబురగి నుంచి ఈ యాత్ర చేసినట్లు తెలిపారు. తాము మార్చి 3న యాత్రని ప్రారంభించి మే 1న కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రానికి చేరుకున్నామని అన్నారు. అంటే దాదాపు రెండు నెలల్లో వివిధ మైదానాలు, అడవులు, పర్వత మార్గాల గుండా సుమారు 2,200 కిలోమీటర్ల అసాధారణ యాత్రను చేశారు వారంతా. అంతేగాదు ఆ వృద్ధుడు ఇదంతా మన ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి అని అంటున్నారాయన. దైవం ఆశీస్సులు ఉంటే ఎంత కఠినతరమైన ?ప్రయాణమైనే చిటికెలో సాధ్యమైపోతుందని ధీమాగా చెబుతున్నాడు ఆ వృద్ధుడు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియో ఎంతో మంది నెటిజన్ల మనసును కదిలించింది. ధృడ సంకల్పం, అజేయమైన భక్తి..అనితరసాధ్యమైన ఓర్పుని అందిస్తాయనడానికి ఆ వృద్ధుడే ఉదహారణ అని ప్రశంసిస్తూ పోస్టులు పెట్టారు.

## ట్రైలర్ మాత్రమే చూశారు..
## పాక్ తీరు మారకపోతే పూర్తి సినిమా చూపిస్తాం



**గాంధీనగర్:** ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ట్రైలర్ మాత్రమే చూశారు. పాక్ తీరు మార్చుకోకపోతే సినిమా చూపిస్తాం' అంటూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం గుజరాత్‌లోని భుజ్ ఎయిర్ బేస్‌లో ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఎయిర్ వారియర్స్‌తో రాజ్‌నాథ్ భేటీ అయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఎయిర్ వారియర్స్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం, ఆయన మీడియా మాట్లాడారు. పాకిస్తాన్‌పై భారత్ విజయానికి ఎయిర్‌బేస్ సాక్ష్యం.పహల్గాం దాడి, ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా చూసింది. పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేశాం. బ్రహ్మోస్ మిస్సైల్ పవరేంటో పాకిస్తాన్‌కు చూపించాం. బోర్డర్ దాటకుండానే పాక్ ఉగ్ర శిబిరాలను నాశనం చేశాం. పాకిస్తాన్ ముఖ్య ఉగ్ర కేంద్రాన్ని ధ్వంసం చేశాం. నయా భారత్ ఎంటో ప్రపంచానికి తెలిసింది. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజహార్‌కు పాక్ రూ.14కోట్లు ఇచ్చింది. ప్రపంచానికి మన సత్తా ఏంటో కళ్లకు కట్టేలా చూపించాం. మన వాయిసేన అసమాన ప్రతిభ కనబర్చి ప్రత్యర్థులను వణికించింది. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఫండింగ్ చేస్తోంది. ఇది ఒక ట్రైలర్ మాత్రమే.. పాక్‌కు అసలు సినిమా ముందుంది' అంటూ రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.

## భారత్ వ్యూహాత్మక సత్తాను
## ఆపరేషన్ సిందూర్ చాటింది



న్యూఢిల్లీ: జాతీయ భద్రత, ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతకు భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో కొత్త మల్టీ-ఏజెన్సీ సెంటర్‌ను శుక్రవారం నాడు అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణనని చెప్పారు. ఈ ఆపరేషన్ విజయవంతానికి ప్రధానమంత్రి మోదీ దృఢ సంకల్పం, కచ్చితమైన, సకాలంలో అందిన ఇంటెలిజెన్స్ సమాచారం, భారత సాయుధ బలగాల సత్తా కారణాలని ప్రశంసించారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ (ఎంఏసీ) పనిచేస్తుంది. దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమచార మార్పిడి, సమన్వయానికి ఎంఏసీ కృషి చేస్తుంది. అంతర్గత, బహిర్గత ముప్పును అంచనా వేసి, ఆ ముప్పును నివారించేందుకు అవసరమైన రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్, సత్వర స్పందన మెకానిజం, ఇంటర్-ఏజెన్సీ సినర్జీ మెరుగుపరిచేందుకు ఈ వ్యవస్థ ఎంతో ఉపకరిస్తుందని అంచనా వేస్తున్నారు.

**'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'లో గాయపడిన వారి పరామర్శ..**

దీనికి ముందు, ఇటీవల ముగిసిన నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్.. 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'లో గాయపడిన ఐదుగురు భద్రతా సిబ్బందిని అమిత్‌షా పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స, క్షేమ సమాచారాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ట్రౌమా సెంటర్‌లో వీరు చికిత్స పొందుతున్నారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కరెగుట్ట హిల్స్‌లో బలగాలు ఈ ఆపరేషన్ నిర్వహించాయి. మావోయిస్టులపై జరిగిన ఈ అతిపెద్ద ఆపరేషన్ 21 రోజులపాటు సాగింది. పలువురు వాంటెడ్ కమాండర్స్‌తో సహా 31 మంది టాప్ నక్సలైట్లను ఈ ఆపరేషన్‌లో బలగాలు మట్టుబెట్టాయి. ఈ ఆపరేషన్‌లో అసిస్టెంట్ కమాండంట్ సాగర్ బొరాడే (204 కోబ్రా బెటాలియన్), హెడ్ కానిస్టేబుల్ మునీశ్ చంద్ శర్మ (203 కోబ్రా), కానిస్టేబుల్ ధను రామ్ (204 కోబ్రా), కానిస్టేబుల్ కృష్ణ కుమార్ గుర్జర్ (196 సీఆర్‌పీఎఫ్), కానిస్టేబుల్ సంతోశ్ మురమి (డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, ఛత్తీస్‌గఢ్ పోలీస్) ఉన్నారు. దేశంలో నక్సల్స్ నిర్మూలనకు చేపట్టిన మిషన్‌లో 'ఆపరేషన్ బ్లాక్‌ఫారెస్ట్' సాధించిన విజయం చారిత్రకమని, ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో 2026 మార్చికల్లా దేశంలో నక్సల్స్ నిర్మూలనకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్రమంత్రి అమిత్‌షా పునరుద్ఘాటించారు

## వీర జవాన్లకు సెల్యూట్ : ఎమ్మెల్యే పాశం సునీల్




**వాకాడు స్వర్ణసాగరం :** దేశం బలం, బలగం, గౌరవం సాయుధ బలగాలేనని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంత మైన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఆయన శుక్రవారం వాకాడులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. వాకాడు అశోక పిల్లర్ సర్కిల్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో ఆయనతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంపై ఉగ్రవాదులు కన్నెత్తి చూడకుండా రక్షణ దళాలు పోరాడాయన్నారు. పాకిస్తాన్ దాడుల్లో మృతి చెందిన వీర జవాన్లకు సెల్యూట్ చేస్తూ సంతాపం వ్యక్తం చేశారు.




**ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం :** స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే పాసిం సునీల్‌కుమార్ హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, రోడ్లు, పక్కాగృహాలు, ఉపాధిపనులు, పింఛన్లు వంటి సమస్యలపై మొత్తం 115 అర్జీలు సేకరించి అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, పాపా రెడ్డి పురుషోత్తమ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, తూపిలి సాగునీటి సంఘం అధ్యక్షుడు తిరుమూరు శ్రీనివాసరెడ్డి, మామిడి గోవిందయ్య, మాజీ జెడ్పిటిసి బత్తుల ప్రమీల, కుంచం దయాకర్, కోట చిట్టమూరు మండల టిడిపి నేతలు పాల్గొన్నారు

# కుట్రతోనే లిక్కర్ స్కామ్ అంటూ అక్రమ కేసు

**కాకినాడ:** తమ ప్రభుత్వ హయాంలో పూర్తి పారదర్శకంగా అమలు చేసిన మద్యం విధానంపై, ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు చేస్తూ,వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టే లక్ష్యంతో పని చేస్తోందని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాల్లో నిజంగా తప్పు జరిగి ఉంటే, నిష్పాక్షికంగా జరిపే ఎలాంటి విచారణనైనా స్వాగతిస్తామని ఆయన వెల్లడించారు. కానీ రాజకీయ దురుద్దేశాలతో తప్పుడు విచారణల పేరుతో వేధింపులకు పాల్పడితే సహించేది లేదని, ప్రభుత్వ తీరును ప్రజల్లో ఎండ గడతామని కాకినాడలో మీడియాతో మాట్లాడిన బొత్స సత్యనారాయణ తేల్చి చెప్పారు. బొత్స ఇంకా ఏం మాట్లాడారంటే..

**కూటమి ప్రభుత్వం దారుణ వ్యవహారం**

కూటమి ఏడాది పాలనలో పార్టీల హనీమూన్ ముగిసింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం పూర్తిగా తుంగలో తొక్కింది. కూటమి పాలనలో అవినీతి, దోపిడీ తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు. రాజకీయ కక్ష సాధింపులకే మొత్తం సమయాన్ని వెచ్చిస్తున్నారు. ఎన్నికల మందు ఆర్భాటంగా ప్రచారం చేసిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకుండా తప్పించుకుంటున్నారు. మహిళలకు ఉచిత బస్సు, రైతులకు పెట్టుబడి సాయం, ప్రతి కుటుంబానికి ఏటా మూడు ఉచిత సిలిండర్లు, ఏటా 4 లక్షల ఉద్యోగాలు లేదా ప్రతి నెలా ఒక్కో నిరుద్యోగికి రూ.3 వేల భృతి, ఆడబిడ్డ నిధి కింది ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామన్నారు. కానీ, ఏడాది గడుస్తున్నా వాటిలో ఏదీ అమలు చేయడం లేదు. మరోవైపు ఎక్కడికక్కడ విచ్చలవిడిగా అంతులేని అవినీతి. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా కేవలం 99 పైసలకే దాదాపు 3 వేల కోట్ల విలువైన భూముల అప్పగింత. ఇంకా కాకినాడలో బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారంటూ.. 'సీజ్ ది షిప్' అని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నానా హంగామా చేశారు. ఒక్క బియ్యం గింజ కూడా అక్రమంగా రవాణా చేయడానికి వీలులేదని అన్నారు. కానీ ఒక్క దానిపైనా చర్యలు లేవు. పోలీసుల జులుంతో ప్రభుత్వాన్ని నడిపించాలని చూస్తున్నారు. అందుకే ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని ప్రయత్నిస్తున్నారు.

**తెచ్చిన అప్పులు దేనికి ఖర్చు చేశారు?**

ఏడాది పాలనలోనే ఏకంగా రూ.1.59 లక్షల కోట్లు అప్పులు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంతలా ఏడాదిలో అప్పులు చేయలేదు. ఇంత అప్పులు తెచ్చి ఏ ప్రజా సంక్షేమ కార్యక్రమానికి ఖర్చు చేశారు? మా హయాంలో అప్పులు చేసినా, వివిధ పథకాల కింద రూ.2.73 లక్షల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) రూపంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశాం. మరి కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు దేనికి వినియోగించారో చెప్పాలి. సంపద సృష్టిస్తాను. అది తనకు బాగా తెలుసు అని ప్రచారం చేసిన చంద్రబాబు, మరి ఇన్ని అప్పులు, ఇంత తక్కువ సమయంలో ఎందుకు చేశారు? అప్పు చేయడం. ప్రచార ఆర్భాటాలకు ఖర్చు చేయడం చంద్రబాబుకు బాగా అలవాటు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కొంత అప్పు చేసినా, ఆ ఖర్చులకు ఒక అర్థం ఉంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, తీర ప్రాంతాల్లో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, బోగాపురం ఎయిర్‌పోర్ట్.. ఇలా ఉత్పాదకతకు దోహదం చేసే వాటికి ఖర్చు చేశాం. మాట ఇస్తే, దాన్ని తప్పకుండా నెరవేర్చాలనేది జగన్‌గారి విధానం. అందుకే ఎన్నికల ముందు, టీడీపీ కూటమి మాదిరిగా, అడ్డగోలు హామీలు ఇవ్వలేదు.

**పార్టీ కార్యాచరణ. నిర్ణయాలు**

వైఎస్సార్‌సీపీ అయిదు జిల్లాల ముఖ్య నేతలతో శుక్రవారం సమావేశం నిర్వహించాం. భవిష్యత్తులో అన్ని జిల్లాల్లో సంస్థాగతంగా క్షేత్రస్థాయి నుంచి పార్టీ కమిటీల ఏర్పాటు, ప్రతి జిల్లాలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహణపై నిర్ణయం తీసుకున్నాం. అలాగే గోదావరి జిల్లాల్లో ధాన్యం సేకరణపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించడంతో పాటు, తీర ప్రాంతాల్లోని ఆక్వా రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని నిర్ణయించడం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట ప్రాంతంలో పొగాకు రైతులు మద్దతు ధర లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోనూ పొగాకు రైతులు ఇదే సమస్యలపై ఇబ్బంది పడుతున్నారు. దీనిపై పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్, పొగాకు రైతులను కలిసి నేరుగా వారితో మాట్లాడనున్నారు. తదుపరి పొగాకు కొనుగోళ్ళపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పార్టీ పరంగా కార్యాచరణను ఖరారు చేయడం జరుగుతుంది. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో పొగాకు మద్దతు ధర లభించని సందర్భంగా మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నాం. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం దీనికి భిన్నంగా రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఆ మొద్దునిద్ర నుంచి ప్రభుత్వాన్ని మేల్కొలిపేందుకు రైతుల పక్షాన పోరాడతామని బొత్య సత్యనారాయణ హెచ్చరించారు.

## మద్యం కుంభకోణం కేసులో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్

**విజయవాడ:** వైకాపా హయాం నాటి మద్యం కుంభకోణం కేసులో ఒకేసారి రెండు పెద్ద వికెట్లు పడ్డాయి. సుదీర్ఘ విచారణ తర్వాత నాటి సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. 3 రోజుల పాటు ప్రశ్నించిన సిట్ బృందం మద్యం కేసులో వీరి పాత్రపై స్పష్టత తీసుకున్న తర్వాత ఇద్దరినీ అరెస్టు చేసినట్టు గురువారం సాయంత్రం ప్రకటించింది. ఇవాళ ఉదయం నుంచి 9గంటల పాటు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ విచారించింది. వీరిద్దరూ ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు 3 రోజులుగా విచారించారు. వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఏ 33 నిందితుడుగా ఉన్న గోవిందప్ప మంగళవారం అరెస్టయిన విషయం తెలిసిందే.

**సుప్రీం కోర్టులో చుక్కెదురు..**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా అన్ని సాక్ష్యాలు ఉన్నాయని తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని పేర్కొంది. వీరికి గతంలో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ తీర్పును ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం విచారణ జరిపింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పింది. రెగ్యులర్ బెయిల్‌కు అప్లై చేస్తే నిబంధనలు, మెరిట్స్ ప్రకారం హైకోర్టు, ట్రయల్ కోర్టులు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

## విశాఖలో నిర్వహించే యోగా డే రికార్డు సృష్టించాలి

-మొదటిపేజీ తరువాయి

థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. దీని కోసం ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి. ఈ నెల రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలి. దీని కోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలి. నెలరోజుల పాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ప్రజలకు యోగా పై శిక్షణ ఇవ్వాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి. యోగా అనేది ప్రాథమిక బాధ్యత అనేలా ప్రతిఒక్కరూ భావించాలి. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి. రాష్ట్రంలో ప్రతి చోటా యోగాపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలి. మనం నిర్వహించే యోగా డే విస్తృత ప్రాచుర్యం కల్పించడానికి ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థల సహకారాన్ని తీసుకోవాలి. ఏపిలో జరిగే యోగా డే గత 10 ఏళ్ల కార్యక్రమాలను తిరగరాసేలా ఉండాలి" అని సిఎం చంద్రబాబు సూచించారు. ఆర్‌కె బీచ్‌లో ప్రధాని కార్యక్రమం, ప్రజల పాల్గొనే ప్రాంతాలు, నిర్వహణపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు అన్ని చోట్లా ప్రజలు యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ రోడ్ వరకు సుమారు 2.5 లక్షల మంది యోగాలో పాల్గొనేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. యోగా నిర్వహించేందుకు 68 ప్రాంతాలు గుర్తించారు. ఆర్కే బీచ్, రుషికొండ, స్కూల్, క్రికెట్, పోలీస్, స్పోరట్స్, నావీ ప్రాంగణాలతో పాటు పలు ఖాళీ ప్రదేశాలను యోగా నిర్వహణకు గుర్తించారు. ఈ 68 లోకేషన్ల ద్వారా 2,58,948 మంది యోగా సాధనకు అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రకటించి 10 ఏళ్లు పూర్తియిన సందర్భంగా, ప్రధాని పాల్గొనే విశాఖ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా 5 లక్షల మంది భాగస్వాములు అయ్యేలా ఆర్కె బీచ్ నుంచి శ్రీకాకుళం వరకు బీచ్ పొడవునా అన్ని అనుకూల ప్రాంతాల్లో ప్రజలను ఆహ్వానించి యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చొరవతో జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా డేగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. యోగా డే రోజుల ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగా సాధన ఉంటుంది. 2015లో తొలిసారి అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు 36 వేల మందితో ఒకే వేదికపై నిర్వహించిన కార్యక్రమం గిన్నిస్ రికార్డుకు ఎక్కింది. తొలి ఏడాది 84 దేశాల్లో యోగాను నిర్వహించారు. ప్రపంచంలోని 170కి పైగా దేశాలు యోగా డే ను ప్రస్తుతం నిర్వహిస్తున్నాయి. 2023లో సూరత్‌లో 1,53,000 మందితో ఒకే చోట అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపి మరోసారి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లకు ఎక్కింది. సూరత్ తరహా మోడల్‌లో విశాఖలోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించి ఈసారి ఆ రికార్డును తిరగరాయాలని సీఎం సూచించారు.ం

# భారతమాత కీర్తి పతకాన్ని చాటుతూ..

-మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలు, విజయవాడ నగరవాసులు భారీగా పాల్గొన్నారు. జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీకి నగరవాసులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలకు దేశం సిద్ధమని, ఇదే ప్రపంచంలోని ఉగ్రవాదులకు హెచ్చరిక కావాలని చంద్రబాబు అన్నారు.

**ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ: సీఎం చంద్రబాబు**

ఈ సందర్భంగా భారత రక్షణ దళాలకు సీఎం చంద్రబాబు సెల్యూట్ చేశారు. పహల్గామ్ ఘటనలో ఆడబిడ్డల కుంకుమ చెరిపేసిన వాళ్లు ఈ భూమ్మీద ఉండకూడదనే ఆపరేషన్ సిందూర్ చేపట్టారని ఆయన తెలిపారు. ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు మోదీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. త్రివర్ణ పతాక రూపశిల్పి ఈ ప్రాంతం వారేనని గుర్తుచేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్‌కు నివాళులు అర్పించారు చంద్రబాబు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు భారతదేశాన్ని ఏం చేయలేవని ధీమా వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారిని తుదముట్టించాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నిర్ణయాలను మోదీ తీసుకుంటారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దు: పవన్ కల్యాణ్**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశంలో పాకిస్థాన్ వల్ల ఎప్పుడు ప్రశాంతత చూడలేదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతుంటే పాకిస్థాన్ చూసి ఓర్వలేక పోతుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే బోర్డర్‌లో దేశాన్ని కాపాడుతున్న సైనికులతోనేనని తెలిపారు. దేశం కోసం పోరాడిన మురళీనాయక్ లాంటి సైనికులు దేశానికి నిజమైన నాయకులని చెప్పారు. చనిపోతే సైనికుడిగా దేశం కోసం పోరాడిన మురళీ నాయక్‌లాగా చనిపోవాలని అన్నారు. సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దని... సినిమా హీరోలంతా దేశాన్ని నడిపేవారు కాదని అన్నారు. వాళ్లంతా ఎంటర్‌టైన్ చేసేవాళ్లు మాత్రమేనని చెప్పారు. శాంతి వచనాలు ఇక పని చేయవని అన్నారు. పాకిస్థాన్ వాళ్లు తమ దేశంలోకి వచ్చి కొడితే ... వాళ్ల సరిహద్దు దాటి వారి ఇళ్లల్లోకి వచ్చి తాము కొడతామని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు.

**పాకిస్థాన్‌కు ధీటుగా జవాబు ఇచ్చాం: దగ్గుబాటి పురంధేశ్వరి**

భారతదేశానికి తమ ఐక్యమత్యాన్ని చాటేందుకు తిరంగా యాత్రకు ప్రజలు భారీగా తరలి వచ్చారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. 2014 సంవత్సరం నుంచి సమర్ధవంతమైన నాయకత్వం దేశానికి లభించిందని గుర్తుచేశారు. దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తే.. ఎదురుదాడి చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇటీవల మన వాళ్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్న ఘటనకు పాకిస్థాన్‌కు జవాబు ధీటుగా ఇచ్చామని దగ్గుబాటి పురంధేశ్వరి ఉద్ఘాటించారు.

**పాకిస్థాన్ తోకముడిచింది..**

'మన పౌరులపై పాకిస్థాన్ దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశాం. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం. ఈ యాత్రకు అందరూ స్వచ్ఛందంగా వచ్చారు. మన రాష్ట్రానికి చెందిన ముద్దుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో ధీటైన సమాధానం ఇచ్చారు. ఉగ్రవాదం .. చర్చలు సమాంతరంగా వెళ్లలేవు.. ఉగ్రవాదం .. వాణిజ్యం సమాంతరంగా వెళ్లకూడదని మోదీ స్పష్టంగా చెప్పారు. నీరు, రక్తం కూడా సమాంతరంగా పారలేవనే ధృడమైన అభిప్రాయాలను ప్రధాని మోదీ సందేశాన్ని పొరుగు దేశానికి ఇచ్చారు. పాకిస్థాన్ నేడు తోకముడిచి మన ప్రభుత్వానికి సింధూ జలాలను వదలాలని లేఖ రాసింది. మన దేశం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో సైనికులకు అండగా ఉంటూ మన ప్రజలంతా



సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో సైనికులకు, మోదీకి ప్రజలంతా అండగా ఉండాలి' అని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

## భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలు ప్రదర్శించాయి



అమరావతి: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# ఇప్పటి నుంచే పక్కా ప్లాన్..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అవగతమయినట్లుంది. కిందిస్థాయిలో క్యాడర్ కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, జనంలోకి వెళ్లడానికి జంకుతున్నారన్న అభిప్రాయానికి వచ్చి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఏడాది పాలన పూర్తయిన నాటి నుంచి ఇక జోరుగా హామీల అమలుకు కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో తన మనసులో మాట చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం వెళ్లినా ఈసారి కూడా పెద్ద సంఖ్యలో స్థానాలను కూటమి సాధించాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.ఈ ఏడాది జూన్ పన్నెండో తేదీ నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది పూర్తవుతుంది. ఆరోజున లక్షమందికిపైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి తేదీలతో త్వరలో క్యాలెండర్ ను విడుదల చేయనున్నారు. ఏడాది పొడవునా ఏ ఏ హామీలు ఏ తేదీన అమలు చేయనున్నామో స్పష్టంగా ప్రజల ముందు ఉంచి వారికి ఖచ్చితమైన సమాచారం అందచేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ఆరు నూరైనా ఆరోజు ఆ హామీని అమలు చేసేలా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయనున్నారు. అందుకు అవసరమైన నిధులను కూడా రెడీ చేసుకునేందుకు అధికారులకు కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు.మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే ఏ నెల





నుంచి అమలు చేస్తారరన్నదానిపై ఇంకా స్పష్టత లేకున్నా త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టాలని రెడీ అయిపోయినట్లే కనిపిస్తుంది. దీపం పథకం ఇచ్చే మూడు సిలిండర్లకు సంబంధించి ముందుగానే నగదును లబ్దిదారుల ఖాతాలోనే విడుదల చేయాలని నిర్ణయించారు. సిలిండర్ బుక్ చేసుకున్నారా? లేదా? అన్నది సంబంధం లేకుండా ముందుగానే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. చాలా మందికి డబ్బులు పడటం లేదన్న ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల మహిళల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేలా ఇటు ఉచిత బస్సు పథకం, అటు దీపం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంతో పాటు ఓటు బ్యాంకు కూడా పటిష్టపర్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పాక్ - భారత్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావడంతో మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లే అవకాశముందని కూడా చంద్రబాబు అనుమానిస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లేదా 2028 లో వచ్చినా ప్రజల్లో అసంతృప్తి లేకుండా అన్ని రకాలుగా గ్రౌండ్ ను చంద్రబాబు ప్రిపేర్ చేస్తున్నారు. ఈ సారి కూటమితోనే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకు తగినట్లుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటునట్లే కనపడుతుంది. ఇలా చంద్రబాబు జగన్ పాదయాత్ర చేసినా తన పథకాలతో జనాన్ని తన వైపునకు తిప్పుకునేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించి ఈ మేరకు ముందుకు వెళుతున్నారు.

# పూతలపట్టు, ఐరాల మండలాల టిడిపి అధ్యక్షులుగా జి. హరిబాబు నాయుడు, దొరబాబు చౌదరి, ఏకగ్రీవం

### కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు

ఐరాల మే 16 స్వర్ణ సాగరం

ఐరాల మండలం, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ టిడిపి కార్యాలయంలో పూతలపట్టు, ఐరాల మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల ఎన్నిక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధ్యక్షత వహించారు. పూతలపట్టు నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో, పూతలపట్టు మండల అధ్యక్షుడిగా మూడోవ సారి దొరబాబు చౌదరి మరియు ఐరాల మండల అధ్యక్షుడిగా గంగారపు హరిబాబు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దొరబాబు చౌదరి, గంగారపు హరిబాబు నాయుడులను పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకుల త్యాగస్వరూపం, పార్టీ పట్ల వారి నిబద్ధతను కొనియాడారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మండల స్థాయిలో నూతన నాయకత్వం కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజల సమస్యలపై గళమెత్తి, పార్టీ పట్ల ఉన్న విశ్వాసాన్ని మరింతగా బలపరచాలి" అని అన్నారు. గత ఎన్నికల సమయంలో పార్టీ తరపున వీరు చేసిన కృషి మరచిపోలేనిది. ఇంటింటికి తిరిగి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయడం, కార్యకర్తలకు మద్దతుగా నిలిచిన తీరును ఆయన గుర్తు చేశారు. ఎలాంటి స్వార్థం లేకుండా కేవలం పార్టీ కోసం అహర్నిశలూ పని చేసిన వీరు పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన కోరుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మండల స్థాయిలో మరింత బలోపేతం చేయాలని, పూతలపట్టు నియోజకవర్గాన్ని తెలుగుదేశం కంచుకోటగా తీర్చిదిద్దాలన్నదే మన ఆశయంగా, కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. నాయకత్వ మార్పులతో కొత్త ఉత్సాహం నింపుకుని పార్టీకి ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింతగా పెంచేలా పని చేయాలి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, పాల్గొన్నారు.











తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# “పరిశుభ్రత పచ్చదనంతో గ్రామాలు సస్యశ్యామలం”




### జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ర్యాలీ

ముత్తుకూరు స్వర్ణసాగరం మే16

మండలంలోని బ్రహ్మదేవంగ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల డాక్టర్ శాంతి , డాక్టర్ జోత్స్నా రావే విద్యార్థులు కలిసి గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఇందులో భాగంగా శాంతి మాట్లాడుతూ పరిసరాల శుభ్రత మరియు పచ్చదనం గురించి వివరించారు. గ్రామంలో శుభ్రత గురించి నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలకు ర్యాలీ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంలో కళాశాల విద్యార్థులు మానవసేవే మాధవసేవ, ఆరోగ్యమే మహాభాగ్యము, ఒక అడుగు ముందుకు సమాజాభివృద్ధి కోసం, ఆడపిల్ల చదువు దేశానికి వెలుగు, అందరూ చదవాలి అందరూ ఎదగాలి, అన్నం వృద్ధికి రైతు కృషి, ఏకపంట వద్దు పలు పంటలు ముద్దు, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, చెట్లు నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం. అనే నినాదాలతో ప్లకార్డుల ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలోని మురుగు నీళ్ల నిలిచిన చోట దోమలు ఈగలు రాకుండా మరియు చెత్త చెదారం ఉన్న స్థలాలలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజానీకానికి శుభ్రత యొక్క అవశ్యకతను మరియు అవగాహనను తెలియజేయడం జరిగింది. మధ్యాహ్నం విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు విత్తన శుద్ధి చేసి చూపించడం జరిగింది మరియు విత్తన శుద్ధి యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.

## జాతీయ సేవా పథకం కృషి అనుభవం ద్వారా మొక్కలు నాటిన శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు




ముత్తుకూరు స్వర్ణ సాగరం మే16

మండలం లోనిబ్రహ్మదేవి గ్రామంలో జాతీయ సేవా పథకంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ శాంతి,డాక్టర్ జోత్స్న మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆధ్వర్యంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా కార్యక్రమ పనులలో ఈరోజు బ్రహ్మ దేవి గ్రామ పరిసరాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పచ్చదనం-పరిశుభ్రత మరియు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఇందులో భాగంగా హెడ్మాస్టర్ తాన్య ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. తాన్య మాట్లాడుతూ జాతీయ సేవ పథకంలో భాగంగా విధులు నిర్వహించడానికి వచ్చిన వ్యవసాయ విద్యార్థులు స్వాగతం పలికారు ఇందులో శాంతి మరియు జోత్స్నా గారు మాట్లాడుతూ పచ్చతనం మరియు పరిశుభ్రత అవశ్యకతను తెలియజేశారు. అలాగే గ్రామంలోని సచివాలయంలో మరియు వెటర్నరీ హాస్పిటల్ నందు మొక్కలు నాటడం జరిగింది. పంచాయతీ సెక్రటరీ లెనిన్ వెల్ఫేర్ అసిస్టెంట్ మురళి కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ నుంచి నేరేడు మొక్కలను తెచ్చి గ్రామంలో వివిధ ప్రాంతాలలో నాటడం జరిగింది.

# జూలై 9కి దేశభ్యాప్త సమ్మె వాయిదా

### సిఐటియు కార్యదర్శిమారు బోయిన రాజా

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే16



మే 20 నిర్వహించాల్సిన దేశవ్యాప్త సమ్మె జూలై 9 కి వాయిదా వేసినట్లు తోటపల్లి గూడూరు మండల సిఐటియు కార్యదర్శి మారిపోయిన రాజా తెలిపారు కేంద్ర కార్మిక సంఘాలైనటువంటి సిఐటియు ఏఐటీయూసీ ఇంకా మిగిలిన కార్మిక సంఘాలన్నీ మే 15 సాయంత్రం ఐదు గంటలకు సమావేశమై దేశంలోని ప్రస్తుత పరిస్థితిని పరిగణలోకి తీసుకొని మే 20 నిర్వహించాల్సిన అఖిలభారత సమ్మెను వాయిదా వేసేందుకు నిర్ణయం తీసుకున్నాయి. దేశం తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్న కూడా భారత ప్రభుత్వం కార్మిక కోడ్స్ అమలు ను ఆగ్రహంగా ముందుకు నెడుతూ పని గంటలు పెంచుతూ కార్మిక సంఘాల హక్కులను హరించడానికి పూను కుంటున్నది. ఈ చర్యను కార్మిక సంఘాలన్నీ ముక్త కంఠంతో తీవ్రంగా ఖండించాయి. మే 20వ తారీకు ప్రభుత్వ కార్యాలయాల ముందు స్థానిక జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఉద్యమాలు, నిరసనలు చేయబడతాయని తెలియజేయడమైనది

# రేషన్ కార్డుల పై డిజిటల్ “ప్రతాపం”



పెళ్లకూరు స్వర్ణసాగరం మే 16.

కొత్త రేషన్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రజలకు సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ల పనితీరుతో ప్రజలు విసిగిపోతున్నారు. నెలనెల జీతం తీసుకుని ప్రజలకు సేవ చేయాల్సిన డిజిటల్ అసిస్టెంట్లు రేషన్ కార్డు నమోదు విషయంలో ప్రజలకు సరైన సమాధానం చెప్పకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఓడిజిటల్ అసిస్టెంట్ పని తీరుపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తు నమోదు విషయంలో లబ్ధిదారులను పలుమార్లు కార్యాలయాలకు తిప్పుకుంటూ, కంప్యూటర్స్ ఆన్లైన్ సర్వర్లు సక్రమంగా పనిచేయడం లేదని, ఎప్పుడు పని చేస్తాయో తమకు తెలియదు అంటూ నిర్లక్ష్యమైన సమాధానాలు ఇస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలోని 24 పంచాయతీలలో ఉన్న 13 సచివాలయాలలో కొత్తగా రేషన్ కార్డు నమోదుకు ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. అయితే స్థానికులైన కొందరు డిజిటల్ అసిస్టెంట్లు సెల్ ఫోన్లు చేత పట్టుకుని, సొంత పనులకు పరిమితమై ప్రజలకు సరైన సమాధానం చెప్పకుండా కార్యాలయాలు చుట్టు తిప్పుకుంటున్నట్లు తెలుస్తుంది. పదేళ్ల కిందట వివాహం చేసుకున్న వారు కూడా మ్యారేజ్ సర్టిఫికెట్ చెత్త చేయాలని లేదంటే రేషన్ కార్డు నమోదుకు కుదరదని ఘాటైన సమాధానాలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై స్థానిక ఎంపీడీవో ప్రమీలరానిని వివరణ కోరగా డిజిటల్ అసిస్టెంట్ లా పని తీరుపై పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వైభవంగా సంకటహర గణపతి వ్రతం

### వ్రతంలో పాల్గొన్న భక్తులు

కాణిపాకం మే 16 స్వర్ణ సాగరం



వైభవంగా సంకటహర గణపతి వ్రతం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఆస్థాన మండపం నందు శుక్రవారం సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ స్వామివారికి వైభవంగా ఉదయం మరియు సాయంత్రం సంకటహర గణపతి వ్రతం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు , టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయుడు, రవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాత్రి స్వామి వారు బంగారు రథం పై భక్తులకు మాడవీధులలో దర్శనమిచ్చారు, భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చారు.

# కాణిపాక స్వామివారిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి



### స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఏఈఓ రవీంద్రబాబు

కాణిపాకం మే 16 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పసుపులేటి హరిప్రసాద్ కి ఘన సన్మానం

### జనసేన పార్టీ జిల్లాకార్యదర్శి ఏపీ శివయ్య

ఐరాల మే 16 స్వర్ణ సాగరం




ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్ ని జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య దుస్సాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ కి అత్యంత ప్రీతి పాత్రుడు హస్తకళల అభివృద్ధి బాధ్యతను

హరిప్రసాద్ కి అప్పగించడం సంతోషదాయకం. ఈ రంగం యొక్క దశ దిశ మార్చగలిగే శక్తి హరిప్రసాద్ కి ఉంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలప రవి,పీలేరు మండల కార్యదర్శి గజేంద్ర, ఐరాల మండల కార్యదర్శి త్యగరాజులు, మాజీ వర్డుసభ్యులు చంద్రమౌళి, జనసేనపార్ట్ సీనియర్ నాయకులు పోకల రామకృష్ణ,పోకలమునేంద్ర,ఉప సర్పంచ్ తిరుమల హరినాద రాయల్ ,తదితరులు .

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/15905



# మే 19 నుండి 28 వరకు 10వ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## మే 19 నుండి 24 వరకు ఓపెన్ స్కూల్ ఇంటర్ మరియు 10 వ తరగతి పరీక్షల నిర్వహణ

### పగడ్బందీ ఏర్పాట్లు చేయండి:జిల్లా కలెక్టర్

**చిత్తూరు, స్వర్ణ సాగరం,మే 16**




జిల్లాలో నిర్వహించనున్న 10వ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ, ఓపెన్ స్కూల్ ఇంటర్ మరియు 10 వ తరగతి అడ్వాన్స్డ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిర్వహించనున్న పరీక్షలకు పక్కడ్బంది ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. 10వ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉ. 9.30 గం. ల నుండి మ. 12.45 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలకు 36 పరీక్షా కేంద్రాలలో 8,765 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. అడ్వాన్స్డ్ ఓపెన్ స్కూల్ ఇంటర్, 10 వ తరగతి పరీక్షలు ఉ. 9.30 గం. ల నుండి మ. 12.30 గం. ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అడ్వాన్స్డ్ ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలకు 9 పరీక్షా కేంద్రాలలో 2,182 మంది విద్యార్థులు, 10 వ తరగతి అడ్వాన్స్డ్ పరీక్షలకు 12 పరీక్షా కేంద్రాలలో 670 మంది విద్యార్థులు హాజరావుతారని తెలిపారు. పరీక్షా సమయంలో పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను, ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, రవాణా ఏర్పాట్లు చేయాలనీ ఆర్ టి సి అధికారులను ఆదేశించారు.

# వైభవంగా 27 ,28వ తేదీల్లో పాలేటమ్మ గంగ జాతర

**ఐరాల మే 16 స్వర్ణ సాగరం**



వైభవంగా పాలేటమ్మ గంగమ్మ జాతర. ఐరాల శుక్రవారం పాలేటమ్మ 48వ గంగమ్మ జాతర ఈనెల 27 28వ తేదీల్లో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంకే బాలాజీ తెలియజేశారు. 19న అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, రాత్రి జాతర చాటింపు జరుగుతుందని తెలిపారు. 27న అమ్మవారి శిరస్సు ప్రతిష్ట తెర తీసి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తామన్నారు. 28న సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, చెక్కభజనలు, కార్యక్రమాల నడుమ అమ్మవారి నిమజ్జనం జరుగుతుందని తెలిపారు.

## పాలెటి గంగమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ శాసన సభ్యులు,కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధు సూదన్ యాదవ్





**కనిగిరి స్వర్ణ సాగరం మే 16**

పాలెటి గంగమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం గంగమ్మ తల్లిని, కాటంరాజు ను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఆ గంగమ్మ తల్లి, కాటంరాజు దివ్య ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండేలా ఆ అమ్మవారి ఆశీస్సులు,కాటంరాజు ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేసారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం




**బైరెడ్డిపల్లి స్వర్ణసాగరం మే 16 :-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో తీర్థం పిహెచ్ సి నందు " డెంగ్యూ ను జయించండి " పరిశీలించండి బి శుభ్రం చేయండి – మూతలు పెట్టండి అని ర్యాలీ నిర్వహించడం జరిగింది. డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ కీటక జనిత వ్యా ధుల నియంత్రణ జాతీయ కార్యక్రమములో భాగంగా కొనసాగుతుందని వివరించారు. అలాగే హెచ్ ఈ కాంతమ్మ మాట్లాడుతూ నీరు నిల్వలను తొలగించడం, నీటి డబ్బాలకు మూతలు పెట్టడం వంటి చిన్న చర్యలే డెంగ్యూ నియంత్రణకు కీలకం అని, దోమతేరలు వాడాలని , వేపాకు పొగ వేసుకోవాలని, పరిసరాలుపరిశుభ్రంగా ఉంచు కోవాలి అని , పగటిపూట దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని, వారా నికి ఒక్కసారైనా డ్రైడే పాటించాలని వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ శ్రీదేవి, ఎల్ టి హరి, స్టాఫ్ నర్సు లు రెడ్డమ్మ , లక్ష్మి ప్రసన్న, ఏఎన్ఎమ్ ఆశాలు పాల్గొన్నారు.

# గుడిబండ ఎంజేపీ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థినులకు సన్మానం

**గుడిబండ స్వర్ణ సాగరం మే16**

స్థానిక మహాత్మా జోతిబా పూలే బాలికల గురుకుల కళాశాల లో మార్చ్ 2025 జరిగిన పబ్లిక్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరంలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి నందుకు ప్రిన్సిపాల్ పి ప్రసాద్ కు ఒక మెమెంటో, ప్రశంస పత్రం ఇచ్చి మినిస్టర్ మేడమ్ సవితమ్మ గారు ఘనంగ సత్కరించారు. మరియు బైపీసీ విభాగంలో వెయ్యికి గాను 982 మార్కులు పొంది రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన జి ఎస్ తండా కు చెందిన ఆనంద్ నాయక్ మరియు అలివేలమ్మ గార్ల కుమార్తె ఏ దీపికా బాయి ని రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మినిస్టర్ శ్రీమతి సవితమ్మ 20 వేల రూపాయల నగతు, ఒక మెమెంటో, ప్రశంస పత్రం, మినిస్టర్ తండ్రి జ్ఞాపకర్తం మంచి బ్యాగ్, సర్టిఫికెట్ లు పెట్టుకొనుటకు మంచి ఫైల్ ఇచ్చి ఘనంగ సత్కరించారు. అదేవిధంగా మడకశిరకు చెందిన హనుమంత రాయప్ప , కాంతమ్మ గార్ల కూతురు టి ఎచ్ లయనిక బైపీసీ విభాగంలో వెయ్యికి 980 మార్కులు తెచ్చి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచిన కారణంగా ఆమెకు మెమెంటో, ప్రశంస పత్రం, మంచి బ్యాగ్ మరియు సర్టిఫికెట్లు పెట్టుకొనుటకు మంచి ఫైల్ ఇచ్చి ఘనంగ సత్కరించారు.అదేవిధంగా మన గుడిబండ ఎంజేపీ బాలికల గురుకుల కళాశాల లో ఫస్ట్




ఇయర్, సెకండ్ ఇయర్ రెండింటిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉంచి నందులకు ప్రిన్సిపాల్ పి ప్రసాద్ గారికి ఒక మెమెంటో, ప్రశంస పత్రం మినిస్టర్ చేతుల మీదుగా ఇచ్చి ప్రిన్సిపాల్ ని ఘనంగ సత్కరించారు. ఈ సందర్భంగా సవితమ్మ రాష్ట్ర స్థాయిలో గ్రూప్ ల వారిగా మొదటి స్థానంలో నిలిచిన వారిని ప్రత్యేకంగా పిలిచి వారితో పాటు కలిసి మధ్యాహ్నం భోజనం చేసి నూతన వరవడినీ తీసుకుని వచ్చారు అలా మినిస్టర్ తో కలిసి భోజనం చేసిన వారిలో మన కాలేజీ కవితా బాయ్ ఒకరు ఈ విధంగా మన గుడిబండ మండలానికి చెందిన ఎంజేపీ బీసీ వెల్ఫేర్ గురుకుల బాలికల కళాశాల నుండి ఒక ప్రిన్సిపాల్, ఇద్దరు విద్యార్థినులు తో కలిపి ముగ్గురినీ సన్మానించటం మనకు గర్వకారణం అని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సవితమ్మతో పాటు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సత్య నారాయణ ఐఏఎస్ , ఎంజేపీ సొసైటీ సెక్రటరీ మాధవి లత, పూర్వపు ఎంజెపి సెక్రటరీ కృష్ణ మోహన్ మరియు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రిన్సిపల్స్, విద్యార్థిని విద్యార్థులతో, వారి తల్లి తండ్రుల తో తుమ్మల పల్లి కళాక్షేత్రం నిండిపోయి ఒక పండగ వాతావరణం కనిపించింది . అదేవిధంగా ఏం జె పి సొసైటీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నగదు ప్రోత్సాహకం ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది అని తల్లి తండ్రులు సంతోషపడ్డారు.

# విఘ్నేశ్వరుడి సేవలో రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు







## పుట్టిన రోజు సందర్భంగా వరసిద్ధుడి చెంత ప్రత్యేక పూజలు

**కాణిపాకం మే 16 స్వర్ణ సాగరం**

కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగారపు గోపి , సాఫ్ట్ వేర్ మరియు టిడిపి సీనియర్ నాయకులు మేదర్లమిట్ట మోహన్ నాయుడు తో కలిసి యువరాజుల నాయుడు తన పుట్టిన రోజు సందర్భంగా వినాయక స్వామి వారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం





**కనిగిరి స్వర్ణ సాగరం మే 16**

డెంగ్యూ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ సృజన అన్నారు.శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం ప్రభుత్వ వైద్య శాల ఆవరణం నందు జెండా ఊపి ప్రారంభించ్చారు.ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి .మధుసూదన్ రావు ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండే వాటి మీద మూతలు ఉంచాలని సూచించినారు.

ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుందిఆకస్మికంగా తీవ్రమైన జ్వరము తలనొప్పి కండరాలు కీళ్ల నొప్పులు మొదలగునవి వచ్చును.శరీరంలో ఎర్రటి దద్దుర్లు చిగుళ్ల నుండి రక్తస్రావం అధిక దాహం వంటి లక్షణాలు ఉంటాయి డెంగీ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమ కాటు తర్వాత 3నుండి 14 రోజులలోపు వ్యాధి రావచ్చును.డెంగీ జ్వరము నిర్ధారించడానికి మొదటి వారంలో 1 రాపిడ్ కిట్స్ ప్రెసంప్టివ్ టెస్ట్ మొదలుకొని అన్ని గవర్నమెంట్ హాస్పిటల్స్ లో చేస్తారు రెండవ వారంలో వ్యాధి తీవ్రతను బట్టి మక్ ఎలీషా పరీక్షలు బోధన హాస్పిటల్స్ మరియు జిల్లా ఆసుపత్రి నందు చేస్తారు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ప్రమాదం ఎక్కువ కాబట్టి తొందరగా చికిత్స చేయించుకోవాలి ఇంటిలో నీరు నిల్వ ఉన్న పాత్రలపైన మూతలు ఉంచాలి.ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలి.డెంగీ అని అనుమానం వచ్చిన వెంటనే పట్టణ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి.దోమ పుట్టకుండా కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.దోమతెరలు వాడటం వంటివి చేయాలి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రం పాటించాలి.దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి.ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు,బాబురావు,గుడ్ హెల్ప్ ఫౌండర్ రమేష్ బాబు, అర్బన్ హెల్త్ సెంటర్%ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల లో ఆధిపత్యం కోసం అనైతిక చర్యలకు పాల్పడుతున్న కూటమి సర్కార్

## ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి

## వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి

**మడకశిర స్వర్ణ సాగరం మే 16**

కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థ లలో అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాల కోసం మెజార్టీ సభ్యులు లేకపోయినా అనైతిక చర్యలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తుందన్నదని వైయస్సార్సీపి అధికార ప్రతినిధి మరియు డిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు ఆనంద రంగారెడ్డి విమర్శించారు. వైఎస్ఆర్సిపి సభ్యులను కొన్నిచోట్ల తమ వైపు తిప్పుకొని స్థానిక సంస్థల్లో పాగా వేయడానికి అప్రజాస్వామిక గా ప్రయత్నాలు చేస్తున్నదని అందులో భాగంగానే కదిరి, హిందూపురం ,మడకశిర మున్సిపాలిటీ లోనూ జిల్లాలో కొన్ని మండల పరిషత్ లో తమ వారి కి పదవులు కట్ట పెట్టడానికి అనైతిక అప్రజా స్వామ్యం చర్యలకు పాల్పడిందని విమర్శించారు. జిల్లాలో ఈ చర్య ల లో భాగంగా రామగిరి మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులు కురుబ లింగమయ్య హత్యకు కూడా గురి అయ్యారని అన్నారు, ఎన్నికైన వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు




పార్టీ ఫిరాయింపులకు కూటమి సర్కార్ ఎన్ని ప్రయత్నాలు చేసినా లొంగకుండా ప్రజాస్వామ్యం వైపు నిలిచిన ప్రాంతాల్లో అడ్డదారుల తొక్కుతూ వైఎస్ఆర్ సీపీకి చెందిన ప్రజాప్రతినిధుల పై అనర్హత వేటు వేస్తూ కొత్త పంథా కు తెర లేపారని విమర్శించారు. కడప లో అక్కడి శాసనసభ్యురాలు మేయర్ పక్కన కుర్చీ వేయలేదని కారణంగా మేయర్ పై కుంటి సాకులు చూపి అనార్హత వేశారని, మాచర్లలో సైతం అక్కడి కౌన్సిలర్లు కూటమి ప్రలోభాలకు బెదిరింపులకు భయపడకుండా వాళ్ళ వైపు వెళ్ళకపోతే కుంటి సాకులతో అనర్హత వేటు వేశారని ఆనంద రంగారెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శాసన సభ ప్రతినిధులకు వేరువేరుగా ప్రోటోకాల్ అనాదిగా వస్తున్నదని ఆ విషయాన్ని విస్మరించి కడప శాసనసభ్యురాలు ఒత్తిళ్లకు ప్రభుత్వం తలవగీ అక్కడి మేయర్ పై అనర్హత వేటు వేసి ప్రజాస్వామ్యం ని అపహాస్యం చేశారని విమర్శించారు. మన ప్రజాస్వామ్యంలో ఏర్పరిచిన చట్టాలలో కొన్ని సందర్భాల్లో చిన్నస్థాయి అధికారులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నప్పుడు ముఖ్యమంత్రి అయిన కౌన్సిలర్ల , ఎంపీటీ సి మరియు జడ్పీటీసీల సభ్యులసరసన కూర్చోవాలని నిబంధన ఏర్పరిచారని అది ప్రజాస్వామ్యంలో ఆయా సందర్భాల్లో వారి నిర్వహించే హోదాల కు కల్పిస్తున్న గౌరవం అనే విషయాన్ని విస్మరించి నియంత ల వ్యవహరించడం తగదని అన్నారు. అదేవిధంగా కొన్ని స్థానిక సంస్థలో శాసనసభల ప్రతినిధులకు సభ్యుల హోదా మాత్రమే ఉంటుందని ఆ విషయాన్ని పరిగణలోకి తీసు కోకుండా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి మనదేశంలో కేంద్ర ఎన్నికల సంఘమే కాకుండా రాష్ట్ర ఎన్నికల సంఘాలు కూడా రాజ్యాంగబద్ధ సంస్థలేనని ఈ సంస్థలు క్రియాశీలకంగా వ్యవహరించి ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తున్న చర్యల విషయంలో జోక్యం చేసుకోవాలని వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. చట్ట ప్రకారం రాజకీయ పార్టీలు విప్ జారీ చేసినప్పుడు వాటిని ధిక్కరించిన ఆ పార్టీల ప్రతినిధులను అనార్హులు గా ప్రకటించాలని ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/15985
జాతీయ తెలుగు దినపత్రిక



# కిషోర్ బాలికలకు రక్త హీనత నుండి విముక్తి పై అవగాహన కార్యక్రమం

**కనిగిరి స్వర్ణ సాగరం మే 16**

పోషకాహారాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఉంటుందని అంగన్వాడీ కార్యకర్త దీపిక అన్నారు.శుక్రవారం

కనిగిరి మండలం చాకిరాల అంగన్వాడీ కేంద్రాల్లో కిషోర్ బాలికలకు రక్త హీనత భారీనా పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కనిగిరి సీడీపీఓ సరోజని ఆధ్వర్యంలో కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ వేసవి శిక్షణ శిబిరం కార్యాచరణ క్యాలెండర్ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో యుక్త వయసు గల కౌమార దశలో ఉన్న బాలికలకు ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త దీపిక మాట్లాడుతూ ఆకు కూరలతో కూడిన పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు.కౌమార దశలో యుక్త వయసు గల పిల్లలు అంగనవాడి పరిధిలోని గ్రామంలోని వారిని గుర్తించి శారీరక మార్పులు మానసిక వికాసం గురించి వివరించారు.యుక్త వయసు గల అమ్మాయిలు ఆత్మ సంరక్షణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు సైబర్ నేరాలు సెల్ఫోన్ ద్వారా అపరిచిత వ్యక్తులతో సంభాషణలు చేయకూడదని అందువల్ల ఏర్పడే దుష్పరిణామాలు వివరించారు.ఆరోగ్య సిబ్బంది చిత్ర ప్రదర్శన ద్వారా కౌమారదశలో ఏర్పడే శారీరిక మార్పులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ దీపిక ఆరోగ్య సిబ్బంది ఆశ



వర్కర్లు కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలి:జిల్లా కలెక్టర్

**చిత్తూరు, స్వర్ణ సాగరం,మే 16**

వేసవికాలం లో పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా పంచాయతీ, మున్సిపల్ పరిధిలో కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా తీసుకోవలసిన చర్యల పై శుక్రవారండిపిఓ సుధాకర్ రావ్ తో కలసి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండ తీవ్రత నుండి రక్షించుకోవడంలో భాగంగా ఎంపిడిఓ లు, మున్సిపల్




కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు వారి కార్యాలయం పరిధిలో 5 నుండి 10 చెట్లను నాటి మొక్కల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మాన్ని డిపిఓ జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని నిర్వహించాలని ఆదేశించారు. కనీసం 2000 మొక్కలను నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలను నాటే కార్యక్రమం మే నెలాఖరు వరకు కొనసాగించాలన్నారు. మున్సిపల్ పరిధిలో ట్రాఫిక్ ఎక్కువ ఉన్న ప్రదేశాలలో, బస్ స్టాప్ లు, కూరగాయలు అమ్మే ప్రదేశాలలో షామియానాలు, టెంట్ లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. చలివేంద్రాల ఏర్పాటు చేయాలని, చలివేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ ఉండాలని తెలిపారు. పెరుగుతున్న ఎండ తీవ్రత కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తల పై లోకల్ టివి చానల్ లు, ఆటోల పై పోస్టర్లు, తదితరాల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

# చిత్తూరు ఆర్ టి సి -2 డిపో లో మాక్ డ్రిల్ నిర్వహించిన అధికార బృందం





**చిత్తూరు, స్వర్ణ సాగరం,మే 16**

భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా పోలీస్, అగ్నిమాపక, రెవెన్యూ, వైద్య శాఖల అధికారులు శుక్రవారం చిత్తూరు ఆర్టిసి −2 డిపోలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విపత్కర పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించడం, క్షతగాత్రులకు వీలైనంత తొందరగా వైద్య సహాయం అందించడం, ఇతర చర్యల పై పోలీస్, అగ్నిమాపక, వైద్య శాఖ ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసే విధానంను అధికారులు ప్రజలకు వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ చుట్టు పక్కల ప్రదేశాలలో అనుమానించదగ్గ వ్యక్తులు, వస్తువులు ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో చిత్తూరు అడిషనల్ ఎస్ పి కృష్ణ కిశోర్, ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ అనుమప, డి ఎం అండ్ హెచ్ ఓ సంధ్యారాణి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డిచిత్తూరు ఆర్టిసి −2 డిపో మేనేజర్ దీప్తి సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# పాలేటి గంగమ్మ తల్లిని మరియు కాటమరాజు స్వామిని దర్శించుకున్న వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి స్వర్ణ సాగరం మే 16**

పీసీపల్లి మండలం వెంగళాపురం గ్రామం సమీపంలోని పాలేటి నది ఒడ్డున వెలసిన గంగమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గంగమ్మ తల్లిని మరియు కాటమరాజు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాలేటి గంగమ్మ తల్లి మరియు కాటమరాజు స్వామి వార్ల ఆశీస్సులు ఎల్లవేళలా నియోజకవర్గం ప్రజలందరి పై ఉండాలని,ప్రజలంతా పాడి పంటలతో,ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్ధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపవరపు బొర్రారెడ్డి, పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, పోలు జయరామి రెడ్డి,మడతల కస్తూరిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,మడతల ఓబుళరెడ్డి, బద్దెల వేణుగోపాల్ రెడ్డి,నరాల కొండారెడ్డి,పిచ్చిరెడ్డి,ఎంపీటీసీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ...





**ఏర్పేడు స్వర్ణ సాగరం మే 16**

తిరుపతి జిల్లా ఏర్పేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాది కారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ తనిఖీలలో భాగంగా FRS, డెలివరీస్, ఓపిసేవలు, EHR, హై రిస్కు ప్రెగ్నెన్సి డేటా, ఇతర జాతీయ కార్యక్రమాల పై సమీక్ష చేసారు. ఎన్సిడి, సిడి సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. వేసవి లో వడదెబ్బ కు ప్రజలెవరు గురి కాకూడదని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటు లో ఉంచుకోవాలని తెలిపారు. సిబ్బంది కి సలహాలు, సూచనలు ఇవ్వడం తో బాటు పెర్ ఫార్మెన్స్ ఇంప్రూవ్ చేసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ శివ ప్రియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ



**అమరాపురం స్వర్ణ సాగరం మే 16**

మండలంలోని వ్యవసాయ బోర్లు కలిగిన 48 రైతులకు శుక్రవారం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు అమరాపురం టిడిపి కన్వీనర్ గణేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గణేష్ మాట్లాడుతూ రైతులకు విద్యుత్ లో వోల్టేజ్ సమస్యపరిష్కరించాలనే ఉద్దేశంతో ట్రాన్స్ఫార్మర్లను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి , డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, హనుమంతు, రామచంద్రప్ప, వలస నాగరాజు, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, విరుపసముద్రం మంజునాథ్ ,రామ్మూర్తి, లతోపాటు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు జన్మది వేడుకలు



యువరాజుల నాయుడిని సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

**ఐరాల మే 16 స్వర్ణసాగరం**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ యువరాజుల నాయుడు ని దుశ్శాలువ, గజమాల తో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, యువరాజు నాయుడు అభిమానులు, తదితరులు పాల్గోన్నారు.

# పాతపాల్యం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోడిశెట్టి వేణుగోపాల్ నియామకం

**ఐరాల మే 16 స్వర్ణ సాగరం**



పాతపాళ్యం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోడిశెట్టి వేణుగోపాల్ నియామకం. ఐరాల మండలం పాతపాళ్యం పంచాయతీలో ప్రజలు సమావేశమై వేణుగోపాల్ ప్రజలతో ఉన్నటువంటి స్నేహ సంబంధాలతో అందరూ కలిసి వేణుగోపాల్ పేరుని గ్రామ పంచాయతీ సర్పంచ్ లోకేష్ రాయల్ కి తెలిపారు. అందరి సమక్షంలో బోడిశెట్టి వేణుగోపాల్ ను గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు, గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్యం మృతికి నివాళులర్పించిన నూకతోటి రాజేష్



**నాగలాపురం -స్వర్ణ సాగరం,మే 16:**

నాగలాపురం మండలం పడమర హరిజనవారికి చెందిన వైయస్సార్సీపీ నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ బాబు తండ్రి సుబ్రమణ్యం (72) శుక్రవారం మృతి చెందారు.సమాచరం అందుకున్న సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ స్థానిక వైయస్సార్సీపి నాయకులతో కలిసి నాగలాపురం పడమటి హరిజనవాడలోని బాబు గృహానికి చేరుకుని సుబ్రమణ్యం మృతి దేహానికి పూలమాల వేసి నివాళుళర్పించారు.అనంతరం బాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు,మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదురై సుధా, నాగలాపురం మండల సచివాలయ కన్వీనర్ మోహన్ మొదలియార్,వైస్ ఎంపీపీ జాయిస్ దానివేలు,ఎంపీటీసీ రాజ,మండల వైయస్సార్ టి యు సి చైర్మన్ ఏలుమలై,నాయకులు దసిరెడ్డి, చెల్లయ్య,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఈశ్వర్,రామ్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా కుంభాభిషేకం వేడుకలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన



ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం మే 16**

కనిగిరి సాయిబాబా దేవస్థానంలో శుక్రవారం మహా కుంభాబిషేకం వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తొలుత సాయిబాబా దేవస్థానంలో శ్రీ శ్రీ శ్రీ శిద్దయోగిని విశుద్ధనంద మా గురు మాతాజీ జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా హెూమం నిర్వహించారు.మాతాజీ సత్సంగం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పురపు సత్యాలు,కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు మాజీ రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి,

దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, అధ్యక్షులు కొప్పురపు సత్యాలు,కార్యదర్శి బాలు ఓబులురెడ్డి,కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, దేవస్థానం కమిటీ మాజీ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం దేవస్థానం కమిటీ పాల్గొన్నారు.

# నిత్యం అభిషేకాలు అందుకుంటున్న పెద్దపల్లి గంగమ్మ



**వి.కోట స్వర్ణ సాగరం మే 16:-**

చిత్తూరు జిల్లా వి కోట మండలం గుమ్మిరెడ్డి పల్లి గ్రామం లో నూతనంగా వెలిసినపెద్ద పులి గంగమ్మ దేవాలయం నందు నిత్యభిశేఖల్లో భాగంగా ఈరోజు అభిషేకం నాగభూషణం నాయుడు మరియు కుటుంబ సభ్యులు వివేక్ జరిపించారు. ఆలయ పండితులు భాస్కర్ శర్మ దైవ పూజ కార్యక్రమాన్ని దగ్గరుండి పూర్తి చేసినారు. ఆలయ చైర్మన్ ఏఎస్పి చౌదరి మాట్లాడుతూ ఈరోజు అభిషేకం చేసుకున్న నాగభూషణం నాయుడు కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని అమ్మవారిని కోరుకుంటూ ఇదేవిధంగా జరగబోవు రోజువారి అభిషేకాలు కూడా అమ్మవారి అనుగ్రహంతో జరగాలని కోరినారు. అలాగే నిత్యం అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అయినటువంటి శ్రీనివాసులురెడ్డి జయరామిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తదితరులు మరియు ఆలయ కమిటీ సభ్యులు శంకర్ రెడ్డి,ఎస్ ఎం కుమార్ రాజు, శ్యామ్ రెడ్డి, లక్ష్మీపతి, జనార్దన్ నాయుడు, తుకారాం, భాస్కర్ రాజు, రూప్ కుమార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా సుజల స్రవంతి కాలువను సందర్శించిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



**వి కోట స్వర్ణ సాగరం మే 16:-**

చిత్తూరు జిల్లావి.కోట మండల కేంద్రంలోని దాసార్లపల్లి వద్ద జరుగుతున్న హంద్రీనీవా సుజల స్రవంతి – రెండోవ దశ కుప్పం ఉపకాలు గావ పనులను పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి, మరియు నీటి పారుదల శాఖా మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు సందర్శించారు.ఈ సందర్భంగా పనులను పరిశీలించి ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా జూన్ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నట్లు ఆయన మీడియాకు వివరించారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి హంద్రీనీవా అంశంలో చేసిన స్టంట్ లపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వీ.కోట మండల నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, ఈశ్వర్ గౌడు, నారాయణ స్వామి, సోమశేఖర్, శబరీష్, మహిళా అధ్యక్షురాలు శివకుమారిలతో పాటు ఇరిగేషన్ మరియు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు,ఫోక్సో చట్టంపై యన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ అవగాహన కార్యక్రమం



**వి కోట స్వర్ణ సాగరం మే 16:**

చిత్తూరు జిల్లా,పలమనేరు నియోజకవర్గం,వి.కోట మండలం,జౌనిపల్లి పంచాయతీ, కె.నక్కనపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ అలివేలమ్మ నిర్వహించిన"కిశోరి వికాసం(కౌమార దశలో ఇనుము లోపం రక్తహీనత) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ పలమనేరు నియోజకవర్గం అధ్యక్షుడు యస్.జిక్రియ మాట్లాడుతూ ఎక్కడ చూసిన ఆడబిడ్డలపై అఘాయిత్యాలు ఎక్కువగా ఉన్నాయని ఆడ బిడ్డలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని బాల్యవివాహాలు,ఫోక్సో చట్టం అవగాహన కల్పిస్తూ నియోజకవర్గంలో ఎక్కడైనా సరే బాల్యవివాహాలు జరిగినా,ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు జరిగినా మా సంస్థ దృష్టి కి తీసుకువస్తే వారు ఎంతటి నాయకులైనా,అధికారులైనా మా సంస్థ ఉపేక్షించేది లేదని మా దృష్టికి తెచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని మా సంస్థ ప్రజల కోసం 24/7 అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, కార్యకర్తలు,ఎ యన్ యమ్,ఆశా వర్కర్లు,మహిళా పోలీస్,గ్రామ పెద్దలు, విద్యార్థులు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది..

# 18న.అమరాపురంలో ఉచిత వైద్య శిబిరం

**అమరాపురం స్వర్ణ సాగరం మే 16**

అమరాపురం వైద్య ఆరోగ్య మైత్రి కూటమి మరియు యూనిటీ హెల్త్ కాంప్లెక్స్ చిత్రదుర్గం వారిచే ఈనెల 18న ఆదివారం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బసవరాజు పేర్కొన్నారు. ఈ శిబిరానికి డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్ శ్రీ వ్యాధి నిపుణులు యూనిటీ హెల్త్ కాంప్లెక్స్ చిత్రదుర్గం. డాక్టర్ ఓంకార్ నాయక్ శస్త్ర చికిత్స నిపుణులు, సుశ్రుత నర్సింగ్ హోమ్ పావగడ, డాక్టర్ కృష్ణమోహన్ జింక కంటి వ్యాధి నిపుణులు సాయి కృష్ణ నేత్రాలయం హిందూపురం ఢాక్టర్లుపాల్గొంటారన్నారు.ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడును. కంటి ఆపరేషన్ కు వెళ్ళేవారు ఒరిజినల్ ఆధార్ కార్డ్, ఒరిజినల్ రేషన్ కార్డ్, ఒరిజినల్ ఆరోగ్యశ్రీ కార్డు తప్పకుండా తీసుకుని రావలెను.

# త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు పట్టించుకోని ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు

**రోళ్ల స్వర్ణ సాగరం మే 16**

రత్నగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఉజ్జనీపురంలో నీటి సమస్యతో మహిళలు రోడ్ ఎక్కిన పరిస్థితి సంఘటన చోటు చేసుకొంది. ఎన్నోసార్లు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు తిప్పేస్వామి మన పంచాయతీ పర్యటనకు వచ్చినపుడల్లా ఎక్కడ త్రాగునీటి సమస్య అనేది ఉండకూడదని సూచించిన కూడా అధికారులు నిర్లక్ష్య వైఖరిని చూపుతున్నారు అని వారు వాపోయారు. గ్రామస్తులంతా కలిసి రోడ్లపై ఖాళీ బిందెలతో బైటయించిచారు. అనంతరం వారు మాట్లాడుతూ మన గ్రామంలో దాదాపు వంద కుటుంబాలు నివసిస్తున్నారు. ఆ ఊరు మొత్తానికి ఒకటే త్రాగునీటి బోరు. దానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ కాలిపోయింది. మరమ్మతులు కోసం కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ తీసుకెళ్ళారు. దాదాపు 20 రోజులైనా సమస్య పరిష్కారం కాలేదు, నీరు రాలేదు. మరి గ్రామ ప్రజలు ఎన్నోసార్లు పంచాయతీ అధికారులనూ, ప్రజా ప్రతినిధులను వేడుకొన్న కనికరించని పరిస్థితి నెలకొందని బాధితులు వాపోతున్నారు. నీళ్ల అత్యవసర పరిస్థితిలో కనీసం తాగడానికి నీళ్లు లేక రైతు పొలాల బోరు బావి చుట్టూ తిరుగుతున్నామని ఆందోళన చెందుతున్నారు. నీటి సమస్యను ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు



పరిష్కరించకపోతే మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని



ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలి

## గుడిబండ ఎంపీడీవో పి కేశవరెడ్డి

**గుడిబండ స్వర్ణ సాగరం మే 16**

వేసవికాలం లో పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా పంచాయతీ, పరిధిలో కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని పంచాయతీ అధికారులకు ఎంపీడీఓ పి కేశవరెడ్డి ఆదేశించారు. మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా తీసుకోవలసిన చర్యల పై శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పి కేశవరెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత నుండి రక్షించుకోవడంలో భాగంగా పంచాయతీ అధికారులు వారి కార్యాలయం పరిధిలో 10 నుండి 20 చెట్లను నాటి మొక్కల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు సచివాలయం సిబ్బంది తో మరియు ప్రజాప్రతినిధులు తో సమన్వయం చేసుకుని నిర్వహించాలని ఆదేశించారు. మొక్కలను నాటే కార్యక్రమం మే నెలాఖరు వరకు కొనసాగించాలన్నారు. చలివేంద్రాల ఏర్పాటు చేయాలని, చలివేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలని తెలిపారు. పెరుగుతున్న ఎండ తీవ్రత కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తల పై లోకల్ టివి చానల్ లు, ఆటోల పై పోస్టర్లు, తదితరాల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అందరూ పంచాయతీ కార్యదర్శుల వారికి ఇందుమూలంగా కోరడమేమనగా శనివారం రోజు జరిగే



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమము విజయవంతం అగుటకు కావలసిన తదుపరి చర్యలు గైకొనవలసిందిగా తెలియజేయడమైనది. గుడిబండ మండలం నందలి అందరూ అధికారులు మరియు ప్రజాప్రతినిధులను కోరడమేమనగా వారి వారి పరిధిలో గల గ్రామపంచాయతీలో జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమమునకు హాజరై కార్యక్రమంలో విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. అందరూ సచివలయం సిబ్బందికి తెలియజేయడమేమనగా పై కార్యక్రమమునకు తప్పనిసరిగా హాజరుకావలెను ఎవరికి ఎటువంటి సెలవులు గానీ మినహాయింపులుగాని లేవు అని తెలియజేయడం జరిగింది. గుడిబండ మండలం నందలి అందరూ క్షేత్రస్థాయి అధికారులు సదురు కార్యక్రమమునకు తప్పనిసరిగా హాజరుకావలెను. క్షేత్ర స్థాయి అధికారులు సదురు కార్యక్రమంలో హాజరవుటకు తగిన ఆదేశములు ఇవ్వవలసిందిగా కోరడమైనది. మరియు అందరూ మండల స్థాయి అధికారులు కూడా ఈ కార్యక్రమంలో హాజరుకావాలని కోరడమైనది. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు నీరు మరియు పారిశుద్ధ్య కమిటీ సభ్యులు అనగా సర్పంచు, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, వార్డు సభ్యులు, వాటర్ మాన్, స్వయం సహాయక సంఘం సభ్యులు మొదలగువారు మరియు ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన పెంచుకోవడమే కాకుండా వేడిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలు తమ బాధ్యతగా స్వీకరించి ప్రజలను వడదెబ్బ నుండి రక్షించేందుకు మరియు నీటి వనరుల పరిరక్షణకు కృషి చేయవలెను. వేడిని ఎదుర్కొనుటకు తెలుసుకొవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేయవలెను. ఎండలో ఎక్కువగా ఉండ కుండా చూసుకోవాలని ఉపాధి హామీ శ్రామికులు ఉదయం త్వరగా మొదలుపెట్టి పనులు పూర్తి చేసుకోవాలని, పని ప్రదేశంలో నీరు ఉండేలా చూసుకొని డిహైడ్రేషన్ అవ్వకుండా చూసుకోవడం వీలైతే మజ్జిగ లేదా ఓఆర్ఎస్ పంపిణీ చేయుటకు ప్రయత్నం చేయవలెను. మంచినీటి సరఫరాలో ట్యాంకుల వద్ద గాని పైపులైన్ వద్ద గాని కుళాయిల వద్ద గాని లీకేజీలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ నందు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి వృద్ధులు మరియు ఆరోగ్యం సరిగా లేని వారికి తగు వైద్యం అందించవలసిందిగా ఎంపీడీఓ పి కేశవరెడ్డి కోరడమైనది.

# భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగ యాత్ర.





**వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మే 16**

వరదయ్యపాలెంలో భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగ యాత్ర అద్భుతంగా నిర్వహించబడింది.స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో జరిగింది.ఈ యాత్ర దేశభక్తిని చాటిచెప్పే విధంగాసాగింది.విద్యార్థులు,యువత,పౌరులు పాల్గొని జాతీయ పతాకాలను ఊపుతూ దేశభక్తిని ప్రదర్శించారు."భారత్ మాతా కి జై", "వందే మాతరం",జై జవాన్ వంటి నినాదాలతో పరిసరాలను మార్మోగించారు.ఈ సందర్భంగా డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ భారత సైన్యం పోషిస్తున్న పాత్రను ప్రశంసిస్తూ,దేశ రక్షణలో వారి త్యాగాలు మాటల్లో చెప్పలేనివని కొనియాడారు.యువతలో దేశభక్తి మంత్రమై ప్రతిధ్వనించేలా ఈ యాత్ర అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మురళీ,ఢిల్లీ ప్రకాష్,సూర్యనారాయణ,పిఆనంద్,తడ శ్రీను,విజయకుమార్,వెంకటేష్,సుదర్శన ంరెడ్డి,శ్రీధర్,చిరంజీవి, సాగర్,రమణయ్య,శ్రీను, అశోక్,రాజు,బేబీ స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# "కొణతంనువరించిన "టిడిపి అధ్యక్ష పదవి"

## సీనియారిటీ క్రమశిక్షణ ధైర్యం వాగ్దాటి

## సామాజిక వర్గంఎంపికకు కొలమానాలు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే16**



తోటపల్లి గూడూరు మండల టిడిపి అధ్యక్ష పదవి ఎట్టకేలకు ఊహాగానాలకు అతీతంగా తిరుపతి పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి నరుకూరు ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు కొణతం రఘు బాబును ఎంపిక చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నటరత్న నందమూరి తారక రామారావు నటనపై ఆసక్తి పెంచుకోవడం ఆయన పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ నరుకూరు కేంద్రంగా జయంతులు వర్ధన్తులు నిర్వహించి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. చక్కటి వాగ్దాటితోపాటు ప్రతిపక్ష విమర్శలకు దీటుగా తిప్పి కొట్టగల సామర్థ్యం ఉండడం గమనార్హం

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి విధేయునిగాఉండడంతో పాటు మండలంలో అన్ని వర్గాల నేతలతో స్నేహపూర్వక వైఖరి ఆయనకు కలిసివచ్చిన అదృష్టంగా భావించవచ్చు.సామాజిక కోణంలో కూడా రఘు బాబుకు ప్రాధాన్యత లభించడంకూడా కలిసి వచ్చిన అదృష్టంగా భావించవచ్చు.మండల టిడిపి అధ్యక్ష బాధ్యతలు గతంలో సమర్థవంతంగానిర్వహించిన ప్రస్తుత రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర అదే విధంగా ఇప్పటివరకు అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించిన సన్నారెడ్డి సురేష్ రెడ్డి బాటలో కొణతం రఘు బాబుసమన్వయంగా వ్యవహరిస్తూ ముందుకు పోతారు అన్న ఆశాభావాన్ని టిడిపి నేతలు కార్యకర్తలు భావిస్తున్నారు.త్వరలో అధికారికంగా రఘుబాబు ఎంపిక ప్రకటించాల్సి ఉంది

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# దోమ కాటు ఆరోగ్యానికి చేటు.

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మే 16

జాతీయ డెంగ్యూ దినోత్సవం" సందర్భంగా డెంగీ వ్యాధి అవగాహన ర్యాలీ ని వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇందిరానగర్,లక్ష్మీపురం లో ర్యాలీ నిర్వహించి,ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థోవైరస్ తరగతికి చెందిన నాలుగు రకాల డెంగ్యూ వైరస్ ల వల్ల ఈ వ్యాధి వస్తుందన్నారు.ఇది మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజిప్టై దోమలద్వారా సంక్రమిస్తుందని,

ఆడ ఏడిస్ ఈజిప్టై దోమకాటు ద్వారా ఈ వ్యాధి వస్తుందన్నారు. ఈ జాతి దోమ పైన నల్లటని, తెల్లని చారలు ఉండుటవలన దీనిని టైగర్ దోమ అనికూడా పిలుస్తారని అన్నారు.ఈ దోమలు ఇంటిలోపల,ఆవరణలో ఉంటాయని,పగటిపూట మాత్రమే కుడతాయని.ఇవి ఎక్కువ దూరం (400 మీటర్లు) ఎగరలేవు అని,అన్ని రకాల దోమలకంటే ఈ దోమ చాలా బరువైనదన్నారు.డెంగ్యూ వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుందన్నారు. కాబట్టి త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుంది.ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుందన్నారు.ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడా డెంగీ రావచ్చు.ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి,విపరీతమైన కండరాలు,కీళ్ళ నొప్పులు, కళ్ళు నొప్పులు, కంటి కదలిక తగ్గటం మరియు నొప్పి,ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు,చిగుళ్ళ నుండి రక్తస్రావం,అధిక దాహం, నోరు ఎండిపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు.డెంగీ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుండి 14 రోజులలో డెంగీ వ్యాధి రావచ్చని అన్నారు.డెంగీ వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిన తరువాత సాధారణంగా 80% మందికి దానంతటదే తగ్గిపోతుంది.వీరికి ఎర్రటి దద్దుర్లు వచ్చిన సమయంలో రక్తంలో ప్లేట్ లెట్స్ తగ్గినా సాధారణ స్థితికి చేరుకుంటారు.గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు,దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ప్రమా దం ఎక్కువ. కాబట్టి త్వరితగతిన చికిత్స చేయించుకోవాలి.ఇంటిలోపల ఇంటి ఆవరణలో ఎక్కడా మూతలేకుండా కొద్దిగా నీళ్ళుకూడా నిల్వ ఉండకూడదు.ఉదాహరణకు పూలకుండీల క్రింద,పెంకులు,కొబ్బరిబోండాలు, రుబ్బురోళ్ళ,పనికిరాని వస్తువులు,పాతటైర్లు,తాగి పడేసిన టీ కప్పులు, సీసాలు, , నీటి ట్యాంకులు,సంప్ లు, కూలర్లు,నీటి గుంటలు మొదలగునవి.ఇంటిలో నీరు నిల్వలు ఉన్న పాత్రలపైన మూతలు పెట్టాలి.వారానికి ఒకసారి అన్ని నీటి నిల్వలను పారపోసి,పాత్రలను శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలి.ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" పాటించాలన్నారు.నీటి గుంటలు, చెరువులు,బావులు మొదలగు వాటిలో ప్రభుత్వ యంత్రాంగంతో "గంబూషియా" చేపలను వేయించుకోవాలి.ఇంటిలో లేదా ఆవరణలో మస్కిటో రేపెలెంట్



మొక్కలు బంతి,పుదీనా మొ"నవి పెంచుకోవాలన్నారు.డెంగీ అని అనుమానం వచ్చిన వెంటనే పట్టణ /ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకోవాలి.దోమలు పుట్టకుండా కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలి.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలి.దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి.దోమకాటు ఆరోగ్యానికి చేటు.కనుక సమాజంలో ప్రతి ఒక్కరూ దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అని తగు జాగ్రత్తలు తీసుకొని డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చుని అన్నారు.ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ మధుసూదన్ రావు,శాంతి, జయలక్ష్మి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## కుల మత రాజకీయాలకు అతీతంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు -



టీడీపీ, బీజేపీ నాయకుల పిలుపు..

కోవూరు, స్వర్ణ సాగరం,జూలై 16:

తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను కుల మత రాజకీయాలకు అతీతంగా ఘనంగా నిర్వహించాలని టీడీపీ నాయకులు ఎం.వి. శేషయ్య, బీజేపీ నాయకుడు కాస శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ఎస్.ఎస్. కళ్యాణ మండపంలో విలేకర్ల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ ఆదివారం నెల్లూరులోని అరుణాచలం వీధి, స్టోన్ హౌస్ పేట వద్ద ఉన్న ఎస్.బి.ఎస్ కళ్యాణ మండపంలో జయంతి వేడుకలు నిర్వహిస్తామని వారు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం, ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష, త్యాగం మరువలేనివని వారు కొనియాడారు.అంటరానితనం నిర్మూలన, గిరిజనులకు ఆలయ ప్రవేశం వంటి సామాజిక సంస్కరణల కోసం ఆయన చేసిన కృషిని వారు గుర్తు చేశారు. జాతీయ నాయకుడిగా గుర్తింపు పొందిన పొట్టి శ్రీరాములు చిత్రపటాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు విజ్ఞప్తి చేశారు.దేశానికి, రాష్ట్రానికి పొట్టి శ్రీరాములు చేసిన సేవలను గుర్తించి 125వ జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తిరి వీధి రాధాకృష్ణ, ప్రభాకర్ సొల్లుటి, దర్శిమాల బాలకొండయ్య, వై.వి. సురేష్ బాబు, కౌన్సిలర్ రాచూరి సత్యనారాయణ హరి, దుగ్గ శెట్టి హరినాథ్, కళ్యాణ్, ముత్యాల శ్యామ్ సుందర్, దర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దొరవారి సత్రం సర్వసభ్య సమావేశంలో రసాభస...



అధికారులను నిలదీసిన సర్పంచులు...

స్వర్ణసాగరం న్యూస్... దొరవారిసత్రం మండలం... మే 15.

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం లో శుక్రవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దువ్వూరు సుజాతమ్మ అధ్యక్షతన దొరవారిసత్రం మండల పరిషత్ సమావేశం హాలు నందు సర్వసభ్య సమావేశం జరిగింది. మండలంలో వ్యవసాయ శాఖ, వైద్య మరియు ఆరోగ్యం, విద్య, మంచినీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం మొదలగు అన్ని శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎక్కువగా రాష్ట్రంలో నూతన విద్యా విధానం వల్ల తమ పిల్లలు పక్క గ్రామాలకు వెళ్లడం తల్లిదండ్రులకు ఇష్టం లేదని,పిల్లలను మా గ్రామంలోని చదువుకునే వెసులుబాటు కల్పించాలని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పై కార్యక్రమంలో అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## 16 వ ఫ్రీ ఫుట్ బాల్ కోచింగ్ క్యాంప్





రేణిగుంట మండలంలోని కేఎల్ఎం హాస్పిటల్ ప్రాంతంలో ఉన్న సెయింట్ లుక్స్ లూథరన్ చర్చి పీఎం హై స్కూల్ గ్రౌండ్స్ జీవగ్రం ప్రాంతంలో నిర్వహిస్తుంటున్న ఉచిత 16 వ ఫుట్బాల్ కోచింగ్ క్యాంప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గాజులమన్యం సీఐ మంజునాధ రెడ్డి విచ్చేసారు. లోకల్ పాస్టర్ లూధర బాబు, రెవరెండ్ సతీష్, రెవరెండ్ దీపక్, రెవరెండ్ నోవా, రెవరెండ్ విక్టర్, చైర్మన్ సతీష్ జయకర్ సంయుక్తంగా ఫ్రీ క్యాంప్ ను ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న క్యాంపుకు విచ్చేసి పిల్లలకు క్రమశిక్షణ గురించి నేటి సమాజంలో ఏ విధంగా ఎదగాలో పిల్లలకు నేర్పించారు. ఇందులో భాగంగా కమిటీ సభ్యులు శ్రీపతి, డాక్టర్ సుధాకర్, దయాకర్, నిఖిల్ సన్, బన్నీ, ప్రభుదాస్, రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ ఎం రాజ్ కుమార్, చెక్పోస్ట్ ఉమా సీనియర్ ఫుట్బాల్ ప్లేయర్ పాల్గొన్నారు. ఈ క్యాంపు 16వ తేది నుండి 31వ తేది వరకు నిర్వహించినట్టు తెలిపారు. పిల్లలకు ఉదయము పాలు గుడ్డు అరటిపండు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కారనిర్వహకులు రేణిగుంట మండల ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమ ప్రారంభమైన మొదటి రోజు 90 మంది హాజరైనారని, ఈ సంఖ్య రెండవ రోజు నుండి పెరిగి 150 వరకు చేరే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీ మాస్టర్లు, సతీష్ బాబు, నవీన్, ప్రేమ్, ఏం నవీన్, దాస్ మొదలైనవారు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల సర్ చార్జ్ స్టాంప్ డ్యూటీ నిధులు విడుదలకు సర్పంచుల డిమాండ్



నిధులు విడుదలకు జిల్లా రిజిస్ట్రార్ ఉత్తర్వులు

తిరుపతి రూరల్ సర్పంచులు

తిరుపతి రూరల్ స్వర్ణ సాగరం:-

గ్రామపంచాయతీలకు రిజిస్ట్రార్ ఆఫీస్ నుండి రావలసిన సర్ చార్జ్ స్టాంప్ డ్యూటీ నిధులు బకాయిలను వెంటనే విడుదల చేయాలని తిరుపతి రూరల్ మండలం సర్పంచులు శుక్రవారం తిరుపతి తుడా ఆఫీస్ ఎదురుగా ఉన్న జిల్లా రిజిస్టర్ %+%.శ్రీరామ్ కుమార్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. గ్రామపంచాయతీలకు సుమారు ఒక సంవత్సరం పైగా రావాల్సిన నిధులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. తమ పంచాయతీలలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన ముఖ్యంగా త్రాగునీటి సమస్యలు, శానిటేషన్ సమస్యలు పరిష్కరించుటకు కార్మికులకు జీతభత్యాలకు చాలా కష్టంగా ఉందని తెలిపారు. అందువలన తమ పంచాయతీలకు రావలసిన నిధులను విడుదల చేయవలసినదిగా కోరారు. ఈ సమస్య పైన స్పందించిన జిల్లా రిజిస్టర్ %+%.శ్రీరామ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చారని, చంద్రగిరి ఎమ్మెల్యే కూడా తమతో నిధులు విడుదల గురించి చర్చించారన్నారు. ఒక వారంలోగా పంచాయతీలకు రావలసిన నిధులు విడుదల చేస్తామని చెప్పారు. తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తిరుపతి రూరల్ సబ్ రిజిస్టర్ ను ఆదేశించారు. అనంతరం ఇదే విషయంగా జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవికి వినతి పత్రం సమర్పించారు. వెంటనే తగు చర్యలు తీసుకుంటామని డిపిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయినగర్ సర్పంచ్ డి.వి.రమణ, లింగేశ్వర్ నగర్ సర్పంచ్ కోటేశ్వరరావు, అవిలాల సర్పంచ్ సి.వి.రమణ, వోటేరు సర్పంచ్ లక్ష్మీరాజు, బ్రాహ్మణపట్టు సుబ్రహ్మణ్యం రెడ్డి, రామానుజపల్లి సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సీఐ మంజునాథ్ కి ఘనంగా సన్మానించిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం




రేణిగుంట స్వర్ణ సాగరం మే 16

రేణిగుంట రూరల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన మంజునాథ్ రెడ్డి ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రేణిగుంట మండల అధ్యక్షుడు పిల్లపాలెం రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రేణిగుంట మండలం అధ్యక్షుడు పిల్లపాళ్ళ%శీ% రాము సీఐ మంజునాథ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతులను కాపాడాలని, ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని పలువిషయాలపై వారితో చర్చించారు. ఇందుకు సీఐ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు గోవర్ధన్, నాని, మనోజ్, కళ్యాణ్, బాబు, పవన్, మునిరాజా, వినయ్, ముని భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీ సీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం మే 16

కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డుకు మహర్దశ పట్టనుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. శుక్రవారం పీసీ పల్లి మండలం పాలెటి గంగ వద్ద రూ.20 లక్షల వ్యయంతో నూతన సీ సీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు అన్ని గ్రామాలల్లో చేపట్టడం ద్వారా ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుటమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అధికారులు స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల దాణా పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం

నాగలాపురం -స్వర్ణ సాగరం మే 16:




పాడి రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి .ఆదిమూలం పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు నాగలాపురం మండలం కృష్ణాపురంలో వ్యవసాయ శాఖ నిర్వహించిన పాడి రైతులకు సబ్సిడీ పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు.పాడి రైతులు నష్టపోకూడదు అనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సబ్సిడీకి పశువుల దాణా పంపిణీ చేస్తుందన్నారు.ఈ అవకాశాన్ని నాగలాపురం మండలంలోని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.దీనితోపాటు పశు వైద్యులు మండలంలో అందుబాటులో ఉంటూ పాడి రైతులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగలాపురం మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్,ప్రధాన కార్యదర్శి పార్తిబన్,హాయ్ కట్ట అధ్యక్షుడు సెల్లో కుమార్,జనసేన మండలాధ్యక్షుడు మనీ,మాజీ ఎంపీపీ మురళి,ఉమ్మడి చిత్తూరు జిల్లా సమాచార చట్టహక్కు ఉపాధ్యక్షుడు ఎస్ ఎం సురేష్,ఐ టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేష్,మండల నాయకులు ఏకే బాబా పలని,నాగయ్య,గోకుల్ నాయుడు,కార్తీక్, కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు సచివాలయం వద్ద శుక్రవారం బిజెపి నేతలు చలివేంద్రాన్ని ప్రారంభించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆదేశాల మేరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు భాగిత్తి వెంకటేష్ తెలిపారు. ముచ్చివోలు ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇనగంటి రాఘవులు నాయుడు, బొక్కసం రామయ్య, శంకర్, శేఖరయ్య, ధనయ్య శెట్టి, నారాయణ చంద్రబాబు నాయుడు, పి ధనంజేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: టూ టౌన్ సీఐ

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి



సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు స్థానిక డిఎస్పి నరసింహమూర్తి సూచనలతో సైబర్ నేరాలు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అయ్యాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. సైబర్, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత పనిచేయాలని పిలుపు నిచ్చారు. అలాగే వర్క్ ఫ్రం హెూం అంటూ కొందరు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నా రని, యువత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటీపీ, సీవీవీ నెంబర్లు, పాస్వర్డ్ ఎవ్వరికి తెలియజేయరాదన్నారు. గంజాయి వంటి మాదవ ద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. అపరిచితుల చేతికి ఫోన్లు ఇవ్వద్దని, దానివలన ఫోన్లను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# గేట్ లో పవన్ కుమార్ సత్తా



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

ప్రతిష్టాత్మక గేట్-2025 పరీక్షలో శ్రీకాళహస్తికి చెందిన సీనియర్ పాత్రికేయులు చుక్కల సుబ్బారావు కుమారుడు చుక్కల పవన్ కుమార్ సత్తా చాటారు. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థుల మధ్య తీవ్ర పోటీ ఉండే గేట్ పరీక్షలో చుక్కల పవన్ కుమార్ ఉత్తీర్ణత సాధించడం విశేషం. గేట్ లో పవన్ కుమార్ ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఉన్నత విద్యనభ్యసించడానికీ, నెలకు రూ.10 వేలు చొప్పున జాతీయ ఉపకార వేతనం పొందేందుకు అర్హత సాధించారు. పవన్ కుమార్ మదనపల్లిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు.

# కిషోర్ బాలికలకు రక్త హీనత నుండి విముక్తి పై అవగాహన కార్యక్రమం



,కనిగిరి - ప్రతినిధి

పోషకాహారాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఉంటుందని అంగన్వాడీ కార్యకర్త దీపిక అన్నారు.శుక్రవారంకనిగిరి మండలం చాకిరాల అంగన్వాడీ కేంద్రాల్లో కిషోర్ బాలికలకు రక్త హీనత భారీనా పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కనిగిరి సీడీపీఓ సరోజని ఆధ్వర్యంలో కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ వేసవి శిక్షణ శిబిరం కార్యాచరణ క్యాలెండర్ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో యుక్త వయసు గల కౌమార దశలో ఉన్న బాలికలకు ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త దీపిక మాట్లాడుతూ ఆకు కూరలతో కూడిన పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు.

కౌమార దశలో యుక్త వయసు గల పిల్లలు అంగనవాడి పరిధిలోని గ్రామంలోని వారిని గుర్తించి శారీరక మార్పులు మానసిక వికాసం గురించి వివరించారు.యుక్త వయసు గల అమ్మాయిలు ఆత్మ సంరక్షణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు సైబర్ నేరాలు సెల్ఫోన్ ద్వారా అపరిచిత వ్యక్తులతో సంభాషణలు చేయకూడదని అందువల్ల ఏర్పడే దుష్పరిణామాలు వివరించారు.ఆరోగ్య సిబ్బంది చిత్ర ప్రదర్శన ద్వారా కౌమారదశలో ఏర్పడే శారీరిక మార్పులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ దీపిక ఆరోగ్య సిబ్బంది ఆశ వర్కర్లు కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం

విజయవాడ,, 16 మే 2025

జాతీయ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ లకా వెంగళ రావు యాదవ్ దంపతుల ఆహ్వానం మేరకు విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో శుక్రవారం (16 -05 -2025 )జరిగిన డాక్టర్ లకా వెంగళ రావు యాదవ్ దంపతుల కుమారుడు వధువు మనేష్ యాదవ్,వధువు మౌనిక సౌమ్య ల వివాహానికి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు తో కలిసి రాష్ట్ర వైస్సార్ సీపీ నాగవంశం విభాగం అధ్యక్షుడు బొడ్డు అప్పల నాయుడు హాజరై వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు పోతిన మహేష్,ఒమ్మి దేముడు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ నిఘా వ్యవస్థకు తోడుగా మరో ఉపగ్రహం ప్రయోగం













స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట/శ్రీహరికోట మే 16 :

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మే 18 న ఉం 6:59 గంకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ-సి61 వాహక నౌకను ప్రయోగించేందుకు సన్నాహాలు చేపట్టింది.ప్రయోగానికి సంబంధించి శాస్త్రవేత్తలు వేగంగా ప్రక్రియ ప్రారంభించారు.ఈ ప్రయోగంలో పీఎస్ఎల్వీ వాహక నౌక,అత్యాధునిక ఈవోఎస్-09 రీశాట్-1బి ఉపగ్రహాన్ని భూమి యొక్క నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టనుంది.రీసెట్1-బి ఈఓఎస్-09,ఇస్రో యొక్క రీసెట్ సిరీస్‌లో 7వ ఉపగ్రహం,ఇది సి-బ్యాండ్ సింథటిక్ ఆప్చర్ రాడార్ ఉపగ్రహం,ఇది వాతావరణ పరిస్థితులు,పగలు లేదా రాత్రితో సంబంధం లేకుండా భూమి ఉపరితలం యొక్క అధిక-రిజల్యూషన్ చిత్రాలను సంగ్రహించడానికి వీలు కల్పిస్తుంది.ఈ ఉపగ్రహం ఐదు విభిన్న ఇమేజింగ్ మోడ్‌లను కలిగి ఉంది,ఇది అల్ట్రా-హై-రిజల్యూషన్ ఇమేజింగ్,చిన్న వస్తువులను గుర్తించగల సామర్థ్యం మరియు పెద్ద-ప్రాంత పరిశీలన కోసం విస్తృత స్కాన్‌ల మధ్య మారడానికి వీలు కల్పిస్తుంది.ఈ ఉపగ్రహం భారతదేశం యొక్క అంతరిక్ష నిఘా సామర్థ్యాలను పెంచుతుందని మరియు తెలివైన పాలన మరియు వేగవంతమైన విపత్తు ప్రతిస్పందనకు దోహదపడుతుందని తెలిప్యారు. భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్తత మధ్య దీనిని సూర్య-సమకాలీకరణ కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారు.మూడు దశలుగా రూపొందించిన పీఎస్ఎల్వీ-సి61 వాహకనౌకను పీఐఎఫ్ పీఎస్ఎల్వీ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీలో సమృద్ధిగా తయారు చేశారు.దీని బరువు 1710 కిలోలు 146 అడుగుల ఎత్తు,దీని సహాయంతో రాత్రింబవళ్లూ,ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా భూమి ఉపరితలానికి సంబంధించి అధిక స్పష్టత గల చిత్రాలను అందించగలదు.ఈవోఎస్-09లో ఉన్న అత్యాధునిక ఇమేజింగ్ సాంకేతికత దేశానికి కీలకమైన నిఘా,పర్యవేక్షణతో పట్టు కార్యకలాపాల్లో మెరుగుపరిచేందుకు సహాయపడతుంది వెల్లడించిన ఇస్రో చైర్మన్.


# గ్రామీణ రాజకీయాలలో పార్టీల క్యాడర్ ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిశీలించాల్సిన పెద్ద నేతలు.

గూడూరు, మే 16,

గ్రామీణ రాజకీయాలలో క్యాడర్ పాత్ర అత్యంత కీలకమైనది. వారు రాజకీయ పార్టీల ఆధారస్తంభాలుగా పనిచేస్తూ, గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారు. అయితే, వైఎస్ఆర్‌సీపీ మరియు టీడీపీ ప్రభుత్వాలలో క్యాడర్ ఎదుర్కొంటున్న సమస్యలు వారి పనితీరును, మనోబలాన్నిదెబ్బతీస్తున్నాయి. ఈ వ్యాసంలో ఈ రెండు ప్రభుత్వాల కింద గ్రామీణ క్యాడర్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను, వాటి పరిష్కార అవకాశాలను విశ్లేషిద్దాం.

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో క్యాడర్ సమస్యలు

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో గ్రామ స్థాయిలో నాయకుల మధ్య తీవ్రమైన పోటీ కనిపిస్తుంది. గ్రామంలో ఒక ఏకాభిప్రాయ నాయకుడు లేకపోవడం వల్ల, ఎమ్మెల్యే మాత్రమే ప్రధాన నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితి క్యాడర్ మధ్య అంతర్గత కలహాలకు దారితీస్తోంది. గ్రామ నాయకులంతా తమ ఆధిపత్యం కోసం పోటీపడుతూ, ఒకరిపై ఒకరు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. దీని వల్ల పార్టీ ఐక్యత బలహీనపడుతోంది, క్యాడర్ సభ్యులు తమ పాత్రను సమర్థవంతంగానిర్వహించలేకపోతున్నారు. ఎమ్మెల్యే ఒక్కరే నాయకత్వంవహిస్తుండటంతో, గ్రామ స్థాయిలో క్యాడర్‌కు స్వతంత్ర్యం లేక, వారి సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటున్నాయి.టీడీపీ ప్రభుత్వంలో క్యాడర్ ఇబ్బందులు.టీడీపీ ప్రభుత్వంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. ఇక్కడ మండల నాయకుడు ఏకాధిపత్య శక్తులతో వ్యవహరిస్తాడు మరియు నీడ ఎమ్మెల్యేలా పనిచేస్తాడు. అతను గ్రామ స్థాయి నిర్ణయాలలో గణనీయమైన ప్రభావం చూపిస్తాడు, కానీ పార్టీ విపక్షంలో ఉన్న సమయంలో క్యాడర్‌కు ఎటువంటి మద్దతు ఇవ్వడం లేదు. దీని వల్ల క్యాడర్ సభ్యులు గ్రామ స్థాయి నిర్ణయాలలో తమ ప్రభావాన్ని చూపలేక, నిస్సహాయంగా మిగిలిపోతున్నారు. అంతేకాక, మండల నాయకులు







గ్రామానికి ఎటువంటి సేవ చేయని వ్యక్తులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారు. ఇది క్యాడర్‌లో నిరాశను, అసంతృప్తిని పెంచుతోంది, వారికృషివృథాగామారుతోంది. పార్టీ అధ్యక్షుల హామీలు మరియు వాస్తవాలు

రాజకీయ పార్టీల అధ్యక్షులు తమ పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు, "అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థను మారుస్తాం, క్యాడర్ సేవలను గుర్తిస్తాం" అని హామీలిస్తారు. అయితే, అధికారంలోకి వచ్చాక ఈ హామీలు నీటిబుడగలవుతాయి. ఉదాహరణకు, టీడీపీ విపక్షంలో ఉన్నప్పుడు, ఎమ్మెల్యేలు వైఎస్ఆర్‌సీపీలోకి దూకినప్పుడు, "తదుపరి ఎన్నికల్లో ఎంపీటీసీ సెగ్మెంట్ లేదా గ్రామాన్ని స్వతంత్ర యూనిట్‌గా పరిగణిస్తాం" అని చెప్పారు. ఇది క్యాడర్ కార్యకర్తలకు, ముఖ్యంగా గ్రామ స్థాయిలో కష్టపడే వారికి, మండల నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రయోజనం చేకూర్చేది. అదే విధంగా, ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీ విపక్షంలో ఉండి, "అధికారంలోకి వస్తే, గ్రామంలో కష్టపడిన ఒక నాయకుడికి అధికారం ఇస్తాం" అని చెబుతోంది. కానీ, ఈ హామీలు చరిత్ర పునరావృత్తం కాకుండా ఉంటాయని హామీ ఏమీ లేదు జాతీయ పార్టీల పాత్ర స్థూలనాత్మకంగా చూస్తే, జాతీయ పార్టీలు గ్రామ స్థాయి రాజకీయ నాయకులను ప్రోత్సహించడంలో మరింత సమర్థవంతంగా ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రస్తుత బీజేపీ వరకు, ఈ పార్టీలు గ్రామ నాయకులకు అవకాశాలు కల్పించడంలో విజయవంతమయ్యాయి. జాతీయ పార్టీలు స్థానిక నాయకులకు స్వతంత్ర్యం, గుర్తింపు ఇవ్వడంలో మెరుగ్గా వ్యవహరిస్తాయి, దీనివల్ల గ్రామ నాయకులు తమ రాజకీయ ఉత్సాహాన్ని కొనసాగించగలుగుతారు.కోసమెరుపు,రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంలో, గ్రామ స్థాయి రాజకీయ నాయకులు రాజకీయాలలో అత్యంత అంతరించిపోతున్న జాతిగా మారుతున్నారు. వారిని రక్షించి, మంచి అవకాశాలు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలి. గ్రామీణ క్యాడర్ బలోపేతం కావాలంటే, పార్టీలు వారి సమస్యలను గుర్తించి, హామీలను నిజం చేయాలి. వైఎస్ఆర్‌సీపీలో గ్రామ స్థాయిలో సమన్వయ నాయకత్వాన్ని పెంపొందించడం, టీడీపీలో మండల నాయకుల ఏకపక్ష నిర్ణయాలను తగ్గించి క్యాడర్‌కు మద్దతు ఇవ్వడం అవసరం. క్యాడర్‌కు మరింత అధికారం, గౌరవం ఇస్తేనే వారు గ్రామ స్థాయిలో సమర్థవంతంగా పనిచేసి, పార్టీ బలాన్ని పెంచగలరు. ఈ సవాళ్లను అధిగమించకపోతే, గ్రామీణ రాజకీయాలలో క్యాడర్ పాత్ర క్రమంగా క్షీణించే ప్రమాదం ఉంది.

# తిరంగా యాత్ర ర్యాలీకి పోటెత్తిన ప్రజలు

## ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన యాత్ర

## బెంజ్ సర్కిల్ వరకు సాగిన యాత్ర

## యువత, మాజీ సైనికులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు

## ప్రజలు సంఘీభావం గా దేశాభిమానం చాటుతూ తిరంగా యాత్రలో పాల్గొనడంతో కిక్కిరిసిన బందర్ రోడ్డు

విజయవాడ, 16 మే 2025


: పహల్గాం లో ఉగ్రదాడులకు ప్రతిగా దేశ ప్రధాని మోదీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం, శత్రుదేశం తోక ముడవడంతో మన సత్తా ప్రపంచానికి చాటి చెప్పడంతో దేశ ప్రజలు చేపట్టిన దేశవ్యాప్త తిరంగ యాత్ర కు మద్దతుగా శుక్రవారం తిరంగా యాత్ర ర్యాలీని విజయవాడ నడిబొడ్డున బందర్ రోడ్ లో నిర్వహించారు. ఈ తిరంగా యాత్రకు ప్రజలు, యువత, మాజీ సైనికులు, విద్యార్థులు చేతుల్లో జాతీయ జండాలను చేపట్టి పెద్ద సంఖ్యలో హాజరుకావడం వారిలోని దేశభక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. తిరంగా యాత్ర ర్యాలీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ జాతీయ నాయకురాలు పురందేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతినుద్దేశించి ప్రసంగించారు.

నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగా యాత్ర ప్రారంభమైంది. బందర్ రోడ్ లోని పీవీపీ మాల్, వివంతా హెూటల్ ల మీదుగా బెంజ్ సర్కిల్ కు చేరుకుంది. తిరంగా యాత్రకు మద్దతుగా సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు జాతీయ జండాలు చేతబూని ముందుండి ర్యాలీని నడిపించారు. తిరంగా యాత్ర ర్యాలీకి వేల సంఖ్యలో ప్రజలు హాజరై శత్రుదేశం దుచ్చర్యలపై మన దేశం ప్రతికారం తీర్చుకోవడంపై ప్రత్యక్షంగా మద్దతు తెలిపారు. మన దేశం ఒకరి జోలికి వెళ్లదు.. ఎవరైనా మన దేశం జోలికి వస్తే చావుదెబ్బ కొడతామని ప్రపంచానికి చాటినట్లయిందని యువత తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ర్యాలీ లో భారత మాతకు జై అంటూ నినాదాలు మిన్నంటాయి.

బెంజ్ సర్కిల్ లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురందేశ్వరీలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన రాష్ట్రానికి చెందిన మురళీనాయక్ అనే సైనికుడు దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టడం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ముందుగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై దేశ సౌభ్రాతృత్వాన్ని, సార్వభౌమత్వం చాటి చెప్పే విధంగా దేశభక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. దేశభక్తి గీతాలు వీక్షకులను ఉర్రూతలూగించాయి.

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/1906






## ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న హాలీవుడ్ మూవీ

హాలీవుడ్ హర్రర్ ఫిల్మ్ ఫ్రాంచైజీ 'ఫైనల్ డెస్టినేషన్' నుంచి వచ్చిన తాజా చిత్రం 'బ్లడ్‌లైన్స్' ఇండియాలో విడుదలైన మొదటి రోజే భారీ వసూళ్లను రాబడుతుంది. మే 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలిరోజు ఏకంగా రూ. 5.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. దీంతో ఇండియాలో హాలీవుడ్ హర్రర్ సినిమాల్లో అత్యధిక ఓపెనింగ్ డే కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో ఇది నాలుగో స్థానంలో నిలిచింది. ఈ లిస్టులో 'ది కాంజురింగ్' సిరీస్ సినిమాలు టాప్-3లో ఉన్నాయి. 'ది నన్' చిత్రం రూ. 10.80 కోట్లతో మొదటి స్థానంలో ఉండగా, 'ది కాంజురింగ్ 2' రూ. 7 కోట్లు, 'అన్నాబెల్లే: క్రియేషన్' రూ. 6 కోట్లతో ఆ తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇండియాలో 'ఫైనల్ డెస్టినేషన్' సిరీస్‌కు మంచి క్రేజ్ ఉన్నప్పటికీ, గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. 2011లో విడుదలైన 'ఫైనల్ డెస్టినేషన్ 5' ఇండియాలో కేవలం రూ. 7.65 కోట్లు మాత్రమే వసూలు చేసింది. అయితే 'బ్లడ్‌లైన్స్' విడుదలైన రెండు రోజుల్లోనే ఈ ఫ్రాంచైజీలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలవనుందని ట్రేడ్ అనలిస్టులు భావిస్తున్నారు. మొదటి రోజు నుంచే పాజిటివ్ రివ్యూలు రావడంతో ఈ సినిమా రాబోయే రోజుల్లో మరింత మంచి కలెక్షన్లు సాధిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే మే 17న విడుదల కానున్న టామ్ క్రూజ్ నటించిన భారీ చిత్రం 'మిషన్: ఇంపాజిబుల్ %-% డెడ్ రెకనింగ్' నుంచి దీనికి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రానికి ఆడమ్ స్టెయిన్ %ఉ% జాక్ లిపోవ్స్కీ సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. బుసిక్ %ఉ% లోరి ఎవాన్స్ టేలర్ స్క్రీన్ ప్లే అందించారు. కైట్లిన్ శాంటా జువానా, టెయో బ్రియోన్స్, రిచర్డ్ హార్మన్, ఓవెన్ పాట్రిక్ జాయ్నర్, అన్నా లోరే ముఖ్య పాత్రల్లో నటించారు.

హిట్ జోడీ మళ్లీ కలుస్తోంది..

## షారుఖ్ ఖాన్ 'కింగ్'లో రాణీ ముఖర్జీ



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్, అందాల నటి రాణీ ముఖర్జీ మరోసారి వెండితెరపై కలిసి సందడి చేయనున్నారు. పఠాన్ సినిమాతో షారఖ్‌కి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మరోసారి షారుఖ్‌తో కలిసి ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. కింగ్ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం మే 20 నుంచి షూటింగ్ ప్రారంభించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్‌లో షారుఖ్‌కి జోడిగా రాణీ ముఖర్జీ నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరూ కలిసి 'కుచ్ కుచ్ హెూతా హై', 'కభీ ఖుషీ కభీ గమ్', 'కభీ అల్విదా నా కెహనా ' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి మెప్పించారు. వీరిద్దరూ మళ్లీ కలిసి నటిస్తుండటంతో అభిమానులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఈ సినిమాలో రాణీ ముఖర్జీ షారుఖ్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ తల్లి పాత్రను పోషించనున్నారు. ఈ పాత్ర సినిమా కథలో ఒక కీలకమైన మలుపు తిప్పుతుందని తెలుస్తోంది. 'కింగ్' సినిమాలో షారుఖ్ ఖాన్ ఒక కిల్లర్ పాత్రలో కనిపించనుండగా, ప్రముఖ నటుడు అభిషేక్ బచ్చన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. వీరితో పాటు దీపికా పదుకొనే, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, సుహానా ఖాన్, అర్షద్ వార్సీ, అభయ్ వర్మ వంటి భారీ తారాగణం కూడా ఈ చిత్రంలో భాగం కానున్నారు. ముంబైలో మే 20 నుంచి ప్రారంభమయ్యే మొదటి షెడ్యూల్ అనంతరం, యూరప్‌లో ఒక భారీ అంతర్జాతీయ షెడ్యూల్‌ను కూడా ప్లాన్ చేస్తున్నారు. 'కింగ్' చిత్రం 2026 అక్టోబర్ మరియు డిసెంబర్ మధ్య విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ క్రేజీ కాంబినేషన్‌ను మళ్లీ చూడటానికి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## 'కన్నప్ప' కామిక్ మూడో ఎపిసోడ్ రిలీజ్!

మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటించగా, ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్‌లు, పాటలు పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. యూఎస్‌లో విష్ణు మంచు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక కన్నప్ప కథను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో కామిక్ బుక్స్ రూపంలోకి విష్ణు మంచు తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు అఖండ స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది. ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఈ విజువల్స్, వీడియో అందరినీ అబ్బుర పరిచేలా ఉంది. ఇంతకు మించి అనేలా సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని టీం చెబుతోంది. విజువల్ ఎఫెక్ట్స్‌లో జాప్యం వల్లే ఈ మూవీని జూన్ 27కి వ్యూహాత్మకంగా మార్చారు.





## ప్రెగ్నెన్సీతో లావణ్య త్రిపాఠి.. మెగా హీరో కొత్త అవతారం చూశారా?

మెగా హీరో వరుణ్ తేజ్ ఇటీవలే అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. తాను త్వరలోనే తండ్రిగా ప్రమోట్ కాబోతున్నట్లు ప్రకటించారు. తన భార్య లావణ్య త్రిపాఠితో కలిసి ఈ శుభవార్తను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ఇక తన భార్య ప్రస్తుతం ప్రెగ్నెన్సీ ధరించడంతో మెగా హీరో కొత్త అవతారం ఎత్తాడు. తన ముద్దుల సతీమణి కోసం చెఫ్‌గా మారిపోయారు. స్వయంగా తానే పిజ్జా తయారు చేసి తన భార్యకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు మెగా హీరో. వరుణ్ తేజ్ పిజ్జా తయారు చేస్తోన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. 2023లో వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. త్వరలోనే ఈ జంట మొదటి బిడ్డను తమ జీవితంలోకి ఆహ్వానించనున్నారు. 2017లో వరుణ్, లావణ్యల మధ్య ఏర్పడిన స్నేహం ప్రేమగా మారింది.వీరిద్దరు కలిసి 'మిస్టర్' అనే సినిమాలో తొలిసారి నటించారు. ఆ సమయంలోనే వీరికి పరిచయం ఏర్పడింది. చివరికీ వీరిద్దరి ప్రేమ సక్సెస్ కావడంతో కుటుంబ సభ్యుల ఏడడుగుల బంధంలోకి ?అడుగుపెట్టారు. వరుణ్, లావణ్యల పెళ్లి ఇటలీలో జరగగా.. హైదరాబాద్‌లో రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే వరుణ్ తేజ్ ప్రస్తుతం మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో నటిస్తున్నారు. మెగా కోడలు లావణ్య త్రిపాఠి సైతం సతీ లీలావతి అనే సినిమాలో కనిపించనుంది. వరుణ్‌తేజ్‌తో పెళ్లి తర్వాత మెగా కోడలిగా లావణ్య త్రిపాఠి నటిస్తోన్న మొదటి చిత్రం కావడం విశేషం.

## బిగ్ బాస్ తర్వాత ఓనో కంట్రోల్.. అలా మాట్లాడేలా చేశారు



'బిగ్ బాస్ తర్వాత నాకు చాలా మైనస్ అయింది. ప్లస్ కూడా అయింది. ముఖ్యంగా మైనస్ గురించి చెప్పుకొంటే.. ఆ టైంలో నాకు విపరీతంగా బలుపు పెరిగింది. ఓవర్ కాన్ఫిడెన్స్ ఎక్కువైపోయింది. అస్సలు కంట్రోల్ లో లేను. కొన్ని మాటలు నోరు జారాను. నా ఫ్రెండ్సే.. నన్ను అలా మాట్లాడేలా చేశారు. ఏందన్నా నువ్వు కానియ్ అనేవారు. అప్పట్లో నా ముందు ఎవరైనా మైక్ పెడితే నోటికొచ్చింది మాట్లాడేవాడిని. కప్పుది ఏముంది చేయించుకుందాం లాంటి అతి మాటలు మాట్లాడేవాడిని. దీనంతటికీ పక్క వాళ్ల ప్రభావమే కారణం' 'జీరోగా బిగ్ బాస్ షోకి వెళ్లాను. బయటకు వచ్చిన తర్వాత క్రేజ్ చూసేసరికి బలుపు పెరిగిపోయింది. కానీ నేను కావాలని నోరు జారలేదు. 'లక్కీ లక్ష్?మణ్' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో కూడా.. 'నా కొడకల్లారా ఇంటికి వచ్చి కొడతా' అని వార్నింగ్స్ ఇవ్వడం చేశా. ఇప్పుడు ఆ బలుపు మొత్తం తగ్గిపోయింది. సమయం రావాలంతే. అదే మొత్తం సెట్ చేస్తుంది. నాకు ఇప్పుడు టైమ్ వచ్చింది' 'చాలామంది బిగ్ బాస్ షోని తిట్టుకుంటారు కానీ.. అది నాకు చాలా నేర్పించింది. అక్కడ రియల్ గానే ఉన్నాను. బిగ్ బాస్ సీజన్ 4 బెస్ట్ అంటారు. గెలవాలనే తపన అక్కడ నేర్చుకున్నాను. ఇప్పుడు ఎలా ఉందో తెలియదు కానీ మా సీజన్ మాత్రం విలువలతో కూడిన సీజన్' అని సొహెల్ చెప్పుకొచ్చాడు. సొహెల్ మాటల బట్టి చూస్తే అతడు చెప్పింది అక్షరాలా నిజమేననిపిస్తుంది. ఎందుకంటే తొలి సీజన్ నుంచి ఇప్పటివరకు గెలిచిన ఎవరూ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేకపోయారు. పైపెచ్చు పూర్తిగా కనుమరుగైపోయారు కూడా. ఇకపై వచ్చే సీజన్లలో పాల్గొనే కంటెస్టెంట్స్ సొహెల్ మాటలు ఓసారి వింటే బెటర్ ఏమో?